


www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 24 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 64 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## అందరికీ తెలంగాణ రోల్‌మోడల్

రాహుల్ ఆశయాలకు అనుగుణంగా కులగణన
ఏఐసీసీ ముఖ్యుల భేటీలో టీపీసీసీ చీఫ్




## గేట్‌వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా
# జహీరాబాద్‌ను చేస్తాం

**జహీరాబాద్, మే 23, (అక్షరం న్యూస్):**

జహీరాబాద్ నిమ్జ్ కోసం భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో రూ.100 కోట్లతో నిర్మించిన జహీరాబాద్ రైల్వే ఓవర్ బ్రిడ్జిని, మాచనూర్ లో రూ.26 కోట్లతో నిర్మించిన కేంద్రీయ విద్యాలయ భవనాన్ని నేడు ఆయన ప్రారంభించారు. నియోజవర్గ వ్యాప్తంగా రూ.494.67 కోట్లతో చేపట్టబోయే పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గంలోని హుగ్గెల్లి చౌరస్తాలో బసవేశ్వరుడి విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. మెదక్ జిల్లాతో ఇందిరా గాంధీది వియదీయరాని అనుబంధమని తెలిపారు. ఆమె మెదక్ ఎంపీగా కొనసాగుతుండగానే అమరులవ్వడం బాధకరమరని అన్నారు.

మెదక్ జిల్లాకు, దివంగత ప్రధాని ఇందిరా గాంధీకి ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకుంటూ, "మెదక్ జిల్లా



## కాంగ్రెస్ పాలనలో మహిళలకే
# పెద్దపీట

రూ. 494 కోట్ల అభివృద్ధి పనులకు
సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం







ముంబై : రూ.12 వేల కోట్ల మోసం కేసులో జేపీ ఇన్‌ఫ్రాటెక్, జేపీ అసోసియేట్స్, ఇతరులపై ఈడీ(దాడులు చేసింది. సదరు సంస్థలు, వ్యక్తుల ఇళ్లపై మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా ఇవాళ(శుక్రవారం) ఈడీ పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. ఈ మేరకు అధికారిక వర్గాలు నిర్ధారించాయి. మనీలాండరింగ్ నిరోధక చట్టం నిబంధనల కింద ఢిల్లీ-%చీజ=%, ముంబైలో దాడులు జరుగుతున్నాయని సంబంధిత అధికారులు తెలిపారుృహ కొనుగోలుదారులు, పెట్టుబడిదారుల సొమ్ములు సుమారు ?12,000 కోట్ల మేరకు మోసం, ఇంకా నిధుల "మళ్లింపు"కు సంబంధించిన కేసులో జేపీ ఇన్‌ఫ్రాటెక్, జేపీ అసోసియేట్స్ లిమిటెడ్, ఇతరులపై ఈ సోదాలు జరుగుతున్నాయని అధికారులు వివరించారు. గౌర్సన్స్, గుల్షన్, మహాగున్, సురక్ష రియాలిటీ వంటి, జేపీ ఇన్ ఫ్రా అనుబంధ సంస్థలపై కూడా దాడులు జరుగుతున్నాయని చెప్పారు. అయితే, దాడుల నేపథ్యంలో సంబంధిత కంపెనీలు ఇప్పటివరకూ ఏమీ స్పందించలేదు.

# కోరలు చాస్తున్న కరోనా

## కూకట్‌పల్లిలో డాక్టర్‌కు పాజిటివ్

**హైదరాబాద్, మే 23, (అక్షరం న్యూస్):**
దేశవ్యాప్తంగా కరోనా మహమ్మారి మరోసారి విజృంభిస్తోంది. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో కోవిడ్ పాజిటివ్ కేసులు నమోదవుతుండగా, తాజాగా తెలంగాణ రాష్ట్రంలో కూడా కరోనా తొలి కేసు వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఓ డాక్టర్‌కు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం, కడప జిల్లాల్లో రెండు పాజిటివ్ కేసులు వెలుగుచూశాయి. ఇప్పుడు తెలంగాణలోనూ మొదటి కేసు బయటపడటంతో ప్రజల్లో ఆందోళన మొదలైంది. కేసులు క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర వైద్య



# గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ

## కవిత లేఖపై మంత్రి పొన్నం




# ఆర్గానిక్ ఉత్పత్తులకు కొత్త ప్రపంచం..

న్యూఢిల్లీ, మే 23: దేశంలోని ఈశాన్య రాష్ట్రాలకు ఓ వైవిధ్యం ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆ వైవిధ్యమే ఈశాన్య రాష్ట్రాలకు బలమని ఆయన స్పష్టం చేశారు. భారతదేశమే ఒక వైవిధ్యభరితమైన దేశమని, అలాంటి దేశంలో ఈశాన్య రాష్ట్రాల ప్రాంతం అత్యంత వైవిధ్యభరితమైన భాగమని అభివర్ణించారు. శుక్రవారం న్యూఢిల్లీలో రైజింగ్ నార్త్ ఈస్ట్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు.

అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఈశాన్య రాష్ట్రాల వైవిధ్యానికి వాణిజ్యం నుంచి సంప్రదాయం వరకు, వస్త్ర రంగం నుంచి పర్యాటకం వరకూ బలాన్ని ఇస్తుందన్నారు. టీ, వెదురు ఉత్పత్తులు, సహజ వాయువు, క్రీడలు, నైపుణ్యానికి ఈశాన్య రాష్ట్రాలు పర్యాయ పదమని చెప్పుకొచ్చారు. ఇక ఆర్గానిక్ ఉత్పత్తులకు సైతం ఈ రాష్ట్రాలు కొత్త ప్రపంచమని కీర్తించారు.

అలాగే దేశానికి ఈశాన్య ప్రాంతం శక్తి కేంద్రమన్నారు. కానీ తమకు మాత్రం ఈ రాష్ట్రాలు అష్టలక్ష్ములతో సమానమని ఆయన అభివర్ణించారు. ఈస్ట్ అంటే దిశ మాత్రమే కాదని.. %జూాూా%.. అంటే ఎంపావర్ (సాధికారత), యాక్ట్ (చర్య), స్ట్రెంథెన్ (బలోపేతం), పరివర్తన ( ట్రాన్స్‌ఫారమ్)





## సింగరేణి ప్రాంతంలో అందరినీ పట్టభద్రులుగా
# తీర్చిదిద్దటమే లక్ష్యం..

సింగరేణితో అంబేద్కర్ యూనివర్సిటీ చర్చలు

త్వరలో పూర్తి కార్యాచరణతో ఎం ఓ యు

**హైదరాబాద్, మే 23, (అక్షరం న్యూస్):**
సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, సమీప గ్రామాలకు చెందిన అందరికీ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా విద్యా అవకాశాలు అందిస్తూ అందరినీ విద్యలో పట్టభద్రులుగా

# గేట్‌వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్‌ను చేస్తాం

అంటే ఇందిరమ్మ, ఇందిరమ్మ అంటే మెదక్ జిల్లా" అని, ఇక్కడి ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఎన్నటికీ మరిచిపోదని అన్నారు. ఈ ప్రాంత సమగ్రాభివృద్ధికి అవసరమైన అన్ని నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి, అవసరమైన నిధులను కేటాయిస్తామని ఆయన పేర్కొన్నారు. పటాన్‌చెరు ప్రాంతం ఒక మినీ ఇండియా లాంటిదని, ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలోనే ఈ ప్రాంతంలో గణనీయమైన అభివృద్ధి జరిగిందని సీఎం గుర్తుచేశారు. సింగూరు ప్రాజెక్టును ఎకో టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. జహీరాబాద్ అభివృద్ధిలో గీతారెడ్డి కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.

గేట్‌వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్

మెదక్ జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ కావాలని కృషి చేస్తామని అన్నారు. జహీరాబాద్ పారిశ్రామిక వాడ భూసేకరణలో అన్యాయం జరిగిందనే విషయం తన దృష్టికి వచ్చిందని తెలిపారు. భూములిచ్చిన రైతులకు పరిహారం పెంచామని తెలిపారు. జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. జహీరాబాద్‌కు అవసరమైన నిధులు కేటాయిస్తామని కామెంట్ చేశారు. ఎన్నికలప్పుడే రాజకీయాలని, అభివృద్ధి విషయంలో అందరినీ కలుపుకుని పోతామని తెలిపారు. ముఖ్యంగా నారాయణ ఖేడ్ అభివృద్ధికి ప్రత్యేకంగా సమీక్ష చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

సింగూరు ప్రాజెక్టును ఎకో టూరిజం

భవిష్యత్తులో మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని సీఎం అన్నారు. సింగూరు ప్రాజెక్టును ఎకో టూరిజం కింద అభివృద్ధి చేస్తామని తెలిపారు. అందుకు త్వరలోనే నిధులు కూడా మంజూరు చేస్తామని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చి వెంటనే రైతులను అప్పుల బాధ నుంచి విముక్తి చేశామని పేర్కొన్నారు. రైతు భరోసా పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు. గత ప్రభుత్వంలోని నాయకులు వరి వేస్తే ఉరే అని చెప్పేవారని రాష్ట్రంలో ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో మహిళలు ఎక్కడికి వెళ్లినా ఉచితంగా ప్రయాణిస్తున్నారని.. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత్ ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లకు పైగా కేటాయించామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు కంకణం కట్టుకున్నామని అన్నారు. అదానీ, అంబానీలతో పోటీపడి వ్యాపారం చేసేలా మహిళలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టడమే తమ లక్ష్యమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సాయం తీసుకుంటాం

రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహాయం తీసుకుంటామని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ప్రధాని మోదీని ఎన్నిసార్లయినా కలుస్తామని చెప్పారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు.. అభివృద్ధి కోసం అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని చెప్పారు.

ప్రతిపక్షనేతకు వినతి

ప్రతిపక్ష నాయకుడికి తాను విజ్ఞప్తి చేస్తున్నాని, శాసనసభకు రావాలని, ప్రజా సమస్యలపై చర్చించాలని సీఎం అన్నారు. తాము ఏదైనా తప్పులు చేస్తే సూచనలు ఇవ్వండి.. సరిదిద్దుకుంటామన్నారు. అధికారంలో ఉంటేనే అసెంబ్లీకి వస్తామని మీరు అనుకుంటే.. ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. ప్రజాప్రతినిధులుగా నిత్యం ప్రజలకు అండగా ఉండాలని, గెలిచినా, ఓడినా ఎప్పుడూ ప్రజల్లోనే తాను ఉన్నానని చెప్పారు. సీఎం అయ్యాక కూడా తాను ఏనాడు అహంభావం ప్రదర్శించలేదని చెప్పారు.

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు రుణమాఫీతో పాటు రైతు భరోసా పథకాన్ని అమలు చేశామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అదానీ, అంబానీ వంటి పెద్ద పారిశ్రామికవేత్తలతో పోటీ పడేలా మహిళలను వ్యాపార రంగంలో ప్రోత్సహిస్తామని ఆయన అన్నారు.

స్థానికంగా చక్కెర పరిశ్రమ ఏర్పాటు కోసం రైతులు సహకార సంఘంగా ఏర్పడితే, నిమ్జ్‌లో వంద ఎకరాల భూమి కేటాయించడంతో పాటు అవసరమైన నిధులు కూడా మంజూరు చేయిస్తానని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. ఈ సభలో సీఎం చేసిన ప్రకటనలపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# సింగరేణి ప్రాంతంలో అందరినీ పట్టభద్రులుగా తీర్చిదిద్దటమే లక్ష్యం..

తీర్చిదిద్దడానికి బృహత్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి, సింగరేణి సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ వెల్లడించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనపై కార్మికులను, వారి కుటుంబ సభ్యులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ఉన్న అవకాశాలపై శుక్రవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో చర్చించారు

సింగరేణి ఆధ్వర్యంలో అంబేద్కర్ యూనివర్సిటీ వారి నిర్వహణలో పెద్ద ఎత్తున విద్యా బోధనకు గల అవకాశాలపై చర్చించారు. త్వరలోనే సమగ్ర ప్రణాళిక రూపొందించి, అంబేద్కర్ యూనివర్సిటీతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు వారు తెలిపారు.

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అనేక కార్మిక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ మంచి పేరు సాధించిందని కార్మికులు, సమీప గ్రామాల ప్రజల విద్యాభివృద్ధికి తోడ్పడితే అది అన్నిటికన్నా పెద్ద సంక్షేమ కార్యక్రమం అవుతుందన్నారు.

సింగరేణి వ్యాప్తంగా బోధనకు అనుకూలమైన భవనాలను కేటాయిస్తే ఓపెన్ యూనివర్సిటీ ద్వారా స్టడీ సెంటర్లను ఏర్పాటు చేయడానికి సంసిద్ధంగా ఉన్నామన్నారు.

సింగరేణి వ్యాప్తంగా అందరినీ గ్రాడ్యుయేట్లుగా మార్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ప్రాజెక్టు ప్రభావిత, నిర్వాసిత ప్రజలకు ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీలు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ వంటి కోర్సులు చదివేందుకు సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఆర్థిక సహాయం అందించవచ్చన్నారు.
సింగరేణి ఛైర్మన్, ఎండీ శ్రీ ఎన్. బలరామ్ మాట్లాడుతూ%ొ% సింగరేణి కార్మికుల్లో కొందరు ఉన్నత విద్యార్హతలు కలిగి ఉన్నప్పటికీ, ఎక్కువమంది హైస్కూల్, ఇంటర్మీడియట్ వరకు మాత్రమే చదివి ఉన్నారని, పై చదువులు చదవాలన్న ఆసక్తి ఉన్నప్పటికీ అవకాశాలు లేక బాధ పడుతున్నారని, అటువంటి వారి కోసం అంబేద్కర్ యూనివర్సిటీ ద్వారా సింగరేణి వ్యాప్తంగా స్టడీ సెంటర్లను ఏర్పాటు చేసి పై చదువులకు అవకాశం కల్పించాలనే ఉద్దేశం సింగరేణి సంస్థకు ఉందని ఛైర్మన్ పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో ప్రస్తుతం వివిధ హోదాల్లో పనిచేస్తున్న అధికారులు చాలా మంది ఓపెన్ యూనివర్సిటీ ద్వారా పట్టాలను సాధించారని తెలిపారు.

తొలిసారిగా సింగరేణి సంస్థను సందర్శించిన వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణిని ఛైర్మన్, అధికారులు ఘనంగా సన్మానించారు. ఓపెన్ యూనివర్సిటీ నుండి రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్.విజయ కృష్ణ రెడ్డి, డైరెక్టర్ (అకాడెమిక్) ప్రొఫెసర్ పుష్ప ఘంటా చక్రపాణి, డైరెక్టర్ (యూ జీ సీ-డీ ఈ బీ ఎఫైర్స్) ప్రొఫెసర్ పల్లవి కబ్డే, పీ ఆర్ ఓ డాక్టర్ వేణుగోపాల్, సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ శ్రీ ఎస్.డి.ఎం.సుభాని, జీఎం (హెచ్ ఆర్ డి) రఘుపతి, జీఎం (మార్కెటింగ్) ఎన్.వి రాజశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నిసార్లైనా ప్రధానిని కలుస్తా.. నిధులు తెస్తా

## నిధులు తెస్తా

సంగారెడ్డి, మే 23: ఎన్నికలప్పుడే రాజకీయాలు అని.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని అన్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి (%జవీ =వఝుత్‌ష్ట =వసఎవ%). తెలంగాణ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఎన్నిసార్లైనా ప్రధాని మోదీని (%ూవీ వీశీఎఱ%) కలుస్తామని.. తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకొస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి అ న్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ఈరోజు (శుక్రవారం) జహీరాబాద్ హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఆపై కేంద్రీయ విద్యాలయం ప్రారంభించారు. అనంతరం పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిందన్నారు.

భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచామని.. జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని... నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. మెదక్ జిల్లా పేరు చెబితేనే ఇందిరమ్మ గుర్తొస్తుంది అని ముఖ్యమంత్రి అన్నారు. మెదక్ ప్రజలను కాంగ్రెస్ ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకుంటుందన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ కావాలని కృషి చేశామని తెలిపారు. జహీరాబాద్‌కు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధిపై ప్రత్యేకంగా సమీక్ష చేస్తామన్నారు. భవిష్యత్‌లోనూ మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.



సింగూరు ప్రాజెక్ట్‌ను ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతామన్నారు. సింగూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులను అప్పుల బాధ నుంచి తప్పించామని.. రైతు భరోసా పథకం అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అన్నారని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు కంకణం కట్టుకున్నామని స్పష్టం చేశారు.

ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడితే కుటుంబాలు బాగుపడతాయని తెలిపారు. ఐదేళ్లలోపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామన్నారు. 'మీరు అండగా ఉండండి... ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది' అని వెల్లడించారు. గత ప్రభుత్వ నేత అలిగి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారంటూ విమర్శించారు. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామన్నారు. ప్రతిపక్ష నేతల అసెంబ్లీకి రావాలని... సలహాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర, కొండా సురేఖ పాల్గొన్నారు.

## అందరికీ తెలంగాణ రోల్‌మోడల్

న్యూఢిల్లీ, మే 23 : కులగణనలో దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. అగ్ర నేత రాహుల్‌గాంధీ ఆశయాలకు అనుగుణంగా కులగణన సర్వే నిర్వహించామని చెప్పారు. శుక్రవారం ఢిల్లీలోని కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యాలయం(ఇందిరా భవన్)లో రాహుల్ నేతృత్వంలో ఏఐసీసీ కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కులగణనపై మహేశ్ గౌడ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సుమారు 2 గంటల పాటు కులగణన జరిపిన తీరును వివరించారు. అసెంబ్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపిన తర్వాత పార్లమెంట్‌కు పంపామని మహేశ్ గౌడ్ చెప్పారు.

భారత్ జోడో యాత్రలో రాహుల్ కులగణన హామీనివ్వడంతో బీసీలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీసీ కులగణనపై అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి సహా మంత్రివర్గమంతా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వేగంగా ప్రత్యేక కార్యాచరణను చేపట్టిందని తెలిపారు. దేశంలోనే తొలిసారి కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణలో కులగణన జరగడం గర్వంగా ఉందని చెప్పారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తర్వాత రాహుల్‌తో మహేశ్ గౌడ్ ప్రత్యేకంగా భేటీ అయినట్టు తెలిసింది. రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులపై వారు చర్చించినట్లు సమాచారం.

## కాంగ్రెస్ పాలనలో మహిళలకే పెద్దపీట

**మెదక్, మే 23, (అక్షరం న్యూస్):**
సంగారెడ్డి జిల్లాలో ప్రజాపాలన ప్రగతి బాట కింద శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 494.67 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు, కార్యక్రమాలను ప్రారంభించారు. తొలుత కేంద్రీయ విద్యాలయం అనంతరం పస్తాపూర్ సభాస్థలి వద్ద జహీరాబాద్ నియోజకవర్గంలో రూ.100 కోట్లతో నిర్మించిన 9 కిలో మీటర్ల గ్రీన్ కారిడార్ నిమ్జ్ రోడ్డు, రూ.100 కోట్లతో జహీరాబాద్ పట్టణంలో నిర్మించిన రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించారు.చిరాగ్‌పల్లి-ఇప్పపల్లి గ్రామాల మధ్య రూ.20 కోట్లతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కస్తూర్బా గాంధీ విద్యాలయం( గుమ్మడిదల) ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు, మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పస్తాపూర్ సభాస్థలి వద్ద ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాల్ లను సందర్శించిన మహిళా సంఘాలతో ముచ్చటించారు.అనంతరం రూ.2 కోట్ల తో 3 షిఫ్ట్ ల వారిగా మహిళా సహకార సంఘాలు నిర్వహించబోయే ఇండియన్ ఆయిల్ ఔట్ లెట్ ను ప్రారంభించారు.అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో మహిళలకు పెద్ద పీట వేస్తుందని, మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా మద్దతుగా, వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. కుటుంబానికి మహిళే వెన్నుముక అని మహిళ రాణిస్తే కుటుంబం మొత్తం రాణిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, ఎంపీ సురేష్ షట్కర్, టీ జీ ఐఐ సీ ఛైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఎస్పీ పరితోష్ పంకజ్, మెదక్ ఎంపీ కాంటెస్టేడ్ క్యాండిడేట్ నీలం మధు, నిమ్జ్ అధికారులు,
మేఫ్మా అధికారులు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ

**హైదరాబాద్, మే 23, (అక్షరం న్యూస్):**
కాంగ్రెస్ ఆరోపణలకు బలం చేకూర్చేలా ఎమ్మెల్సీ కవిత లేఖ ఉందని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ లో నేడు మీడియాతో మాట్లాడుతూ ఏనాడు బీజేపీ , బీఆర్ఎస్ పార్టీలు వేరు కాదనే విషయం మరోసారి వెలుగులోకి వచ్చిందని అన్నారు. ఆ రెండు పార్టీల వ్యవహారం గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ అన్న చందంగా ఉందని మండిపడ్డారు. బీజేపీ ఎందుకు బీఆర్ఎస్ ను ప్రశ్నించడం లేదని కాంగ్రెస్ ప్రశ్నిస్తే.. రాజకీయం అన్నారని.. ఇప్పుడు అదే విషయంలో కేసీఆర్ కూతురే అడుగుతుందని, దీనికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.
ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ రహస్య ఒప్పందాలు
ఇటీవల కాలంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రహస్య ఒప్పందాలు చేసుకున్నాయని మంత్రి ప్రభాకర్ ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి గులాబీ పార్టీకి పూర్తిగా సరెండర్ అయిపోయిందంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో బీజేపీపై కేసీఆర్ ఎలాంటి కామెంట్ చేయకపోవడాన్ని కవిత జీర్ణించుకోలేకపోయిందని, అందుకే అన్ని విషయాలను ఆమె లేఖ ద్వారా బయటపెట్టిందని అన్నారు. కవిత రాసిన లేఖపై కేటీఆర్ తో పాటు హరీశ్ రావు కూడా సమాధానం చెప్పాలని మంత్రి పొన్నం అన్నారు.

## ఆర్గానిక్ ఉత్పత్తులకు కొత్త ప్రపంచం..

అంటూ ప్రధాని మోదీ వివరించారు.
గతంలో ఈశాన్య రాష్ట్రమంటే.. సరిహద్దు ప్రాంతంగా మాత్రమే అంతా భావించేవారని గుర్తు చేశారు. కానీ ఆయా రాష్ట్రాలు నేడు అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్నాయన్నారు. మెరుగైన మౌలిక సదుపాయాలు.. పర్యాటక రంగాన్ని ఆకర్షణీయంగా చేస్తాయన్నారు. అంతేకాకుండా అవి పెట్టుబడిదారులకు మరింత విశ్వాసాన్ని అందిస్తాయని చెప్పారు.
ఈశాన్యంలో తాము మౌలిక సదుపాయాల విప్లవాన్ని ప్రారంభించామని.. అది ప్రస్తుతం అవకాశాల భూమిగా మారుతోందని చెప్పారు. ఈశాన్యంలో అనుసంధానత మరింత బలపడుతోందని ఈ సందర్భంగా ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలోని సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఈశాన్య ప్రాంతం పాత్ర బలపడుతోందన్నారు. దేశాభివృద్ధిలో ఈశాన్య రాష్ట్రాల ప్రాముఖ్యతను ప్రధాని మోదీ ఈ సందర్భంగా సోదాహరణగా వివరించారు. ఈశాన్య ప్రాంతంలోని ప్రతి రాష్ట్రం పెట్టుబడులకే కాదు.. నాయకత్వానికీ సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేస్తుందన్నారు. వికసిత్ భారత్‌లో భాగంగా తూర్పు భారతదేశం ప్రాముఖ్యతను ప్రధాని మోదీ వివరించారు.

## కోరలు చాస్తున్న కరోనా

ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రజలను జాగ్రత్తగా ఉండాలని సూచిస్తూ కీలక మార్గదర్శకాలు విడుదల చేశారు.ముఖ్యంగా, ప్రజలు సామూహిక కార్యక్రమాలు, ప్రార్థన సభలు, వేడుకలు, పార్టీలు తదితరాలను తాత్కాలికంగా వాయిదా వేయాలని సూచించారు.ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో మాస్కులు తప్పనిసరిగా ధరించాలి.
జ్వరం, చలి, దగ్గు, అలసట, గొంతు నొప్పి, రుచి లేదా వాసన కోల్పోవడం, తలనొప్పి, శరీర నొప్పులు, ముక్కు కారడం, వికారం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే తక్షణమే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలి.
దేశవ్యాప్తంగా పరిస్థితి..
ప్రస్తుతం దేశవ్యాప్తంగా 247 కోవిడ్ పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లోనూ కొత్త కేసులు వెలుగుచూశాయివైద్య అధికారులు ప్రజలకు భరోసా ఇస్తూ.. %-% భయపడాల్సిన అవసరం లేదని, కానీ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. వైరస్ వ్యాప్తి చెందకుండా ఉండటానికి ప్రతి ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సుజాతనగర్ మండలంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక..

**భద్రాద్రి కొత్తగూడెం / సుజాతనగర్ / మే 23 / అక్షరం న్యూస్ –:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మూడు మండలాల ఇంచార్జ నల్లగట్ల వెంకన్న అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జాతియ కోర్ కమిటీ సభ్యులు ఏపూరి వెంకటేశ్వర్లు మాదిగ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు తగరం నరసింహారావు మాదిగ హాజరయ్యారు .

ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటం 30 ఏళ్ల ఉద్యమమని ప్రపంచ చరిత్రలో ఒక జాతి ఉద్యమం ఇంతకాలం సుదీర్ఘంగా పోరాటి హక్కులు ఆత్మగౌరవం రాజ్యాధికారం సాధించే దిశగా ముందడుగు వేయలేదని అంతిమం వరకు పోరాడి హక్కులు సాధించుకుంది ఈ ఎమ్మార్పీఎస్ అని అన్నారు.

**వివక్ష ఉన్నంతవరకు ఎమ్మార్పీఎస్ ఉంటుంది ఏపూరి**

సమాజంలో సమానత్వం సామాజిక న్యాయం కులాలకు మతాలకు అతీతంగా అందరికీ వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నిరంతరం దండోరా ఉద్యమం పీడిత వర్గాలకు అండగా పోరాడుతుందని ఎంఎస్పి ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు ఉమ్మడి జిల్లాల ఇన్చార్జి ఏపూరి వెంకటేశ్వర్లు మాదిగ పిలుపునిచ్చారు.

సుజాతనగర్ మండ ల కమిటీ సమావేశానికి నల్లగట్ల వెంకన్న అధ్యక్షత నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఏపూరి వెంకటేశ్వర్లు మాదిగ పాల్గొని ప్రసంగించారు. మూడు దశాబ్దాలకు ముందు కులం పేరు చెప్పుకోలేని మాదిగ జాతి ఈ రోజున సమాజానికి దిక్సూచిగా నిలిచి పీడిత కులాలకు పోరాట స్ఫూర్తిని రగిలించిన ఆ మహనీయుడు పద్మశ్రీ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆయన అడుగుజాడల్లో సమాజాన్ని సామాజిక న్యాయం వైపు నడిపించి బడుగులకు రాజ్యాధికారం సాధించి సాధించడానికి ఎమ్మార్పీఎస్ నిరంతరం కొనసాగుతుందని ఈ ఆలోచన దిశగా యావత్ మాదిగ జాతి రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా నిలబడి అణగారిన కులాలకు ఐక్యం చేయడానికి మాదిగ జాతి కృష్ణ మాదిగ అండగా నిలబడాలని ఏపూరి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో హైదరాబాద్ ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు తగరం నరసింహారావు మాదిగ మాట్లాడుతూ 30 సంవత్సరాల పోరాటం జాతిని ఐక్యం చేసి రాజ్యాధికారం సాధించిందని ఆయన గర్వంగా చెప్పారు.

కార్యక్రమం అనంతరం సుజాతనగర్ మండల ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది.

ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గా చర్ల నవీన్, కో కన్వీనర్ గా దంసలపురి నాగరాజు, సోషల్ మీడియా కన్వీనర్ గా కత్తి బాలకృష్ణను నియమించడం జరిగింది.

గౌరవ సలహాదారులుగా వేల్పుల భాస్కర్ కత్తి వెంకన్న కనుకుంట్ల నిర్మల దామెర్ల సర్వయ్య పెంబల నరసింహారావు కాకాటి తిరుపతిరావు, సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు కాకాటి బాబు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చెక్ పోస్ట్ లను తనిఖీ చేసినఅడిషనల్ డీసీపీ

## పశువుల రవాణా విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 23 (అక్షరంన్యూస్)**



పశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లా సరిహద్దులలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాదరావు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.పశువుల అక్రమ రవాణా నియంత్రణలో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వైరా మండలం పాలడుగులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను శుక్రవారం సందర్శించిన అడిషనల్ డీసీపీ పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ... అక్రమ రవాణా నియంత్రించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులలో 24%ఇ%7 నిరంతర పర్యవేక్షణ వుండాలని అన్నారు. పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పశువుల అక్రమ రవాణాను పోలీసులు మినహా ఏ సంస్థలు/ కార్యకర్తలు వాహనాలను స్వయంగా ఆపకూడదని, నిబంధనలు విరుద్ధంగా అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొనిరావద్దని అన్నారు.

ఏదైనా సమస్య వుంటే పరిష్కారానికి పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో వుంటారని అన్నారు. ఎవరైనా చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు.సరిహద్దు చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ చేస్తారని అన్నారు.బక్రీద్ పర్వదినాన్ని పురస్కారించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా,మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# అభివృద్ధి పనుల భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి.

**ఆర్ అండ్ ఆర్ కమీషనర్ వినయ్ కృష్ణా రెడ్డి**
**భూ నిర్వాసితులతో చర్చలు జరిపి**
**సానుకూలంగా భూ సేకరణ జరిగేలా చూడాలి..**
**పెండింగ్ భూ సేకరణపై సంబంధిత అధికారులతో కలెక్టరేట్ లో**
**సమీక్షించిన ఆర్ అండ్ ఆర్ కమీషనర్..**

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 23 (అక్షరంన్యూస్)**



ఖమ్మం జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆర్ అండ్ ఆర్ కమీషనర్ వినయ్ కృష్ణా రెడ్డి అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టరెట్ లో ఆర్ అండ్ ఆర్ కమీషనర్ వినయ్ కృష్ణారెడ్డి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి పెండింగ్ భూ సేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా లిఆర్ అండ్ ఆర్ కమీషనర్ వినయ్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూలి మున్నేరు నదిపై నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్, సీతారామ ఎత్తి పోతల పథకం, జాతీయ రహదారుల నిర్మాణం వంటి వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రైతులు, భూ నిర్వాసితులతో నేరుగా చర్చిస్తూ ఎటువంటి ఆందోళనలు జరగకుండా సానుకూల వాతావరణంలో భూసేకరణ ప్రక్రియ జరిగేలా చూడాలని అన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా యాతాలకుంట టన్నెల్, పాలేరు రిజర్వాయర్ లింక్, డిస్ట్రిబ్యూషన్ కేనాల్స్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ చేపట్టేందుకు పకడ్బందీ కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. రైతులకు పరిహారం అందించే అంశంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, చట్ట ప్రకారం సంపూర్ణ పరిహారం రైతులకు అందేలా అధికారులు పనిచేయాలని, భూ సేకరణ అంశంలో మానవీయ కోణంలో అధికారులు వ్యవహరించాలని అన్నారు.ఈ సమావేశంలో ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు జి. నర్సింహారావు, ఎల్. రాజేందర్ గౌడ్, ఇర్రిగేషన్ అధికారులు, కలెక్టరేట్ భూ సేకరణ విభాగ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రామవరం గణేష్ చమన్ పార్క్ వాకింగ్ ట్రాక్ పనులను ఐఎన్టియుసి నాయకులతో కలిసి పర్యవేక్షించిన వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్.



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 23/ అక్షరం న్యూస్ -**

సింగరేణి కార్మిక ప్రాంతమైన కొత్తగూడెం ఏరియాలో ఉన్న రామవరం గణేష్ చమన్ పార్క్ ను కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఐఎన్టియుసి నాయకులతో కలిసి పార్క్ లో జరుగుతున్న వాకింగ్ ట్రాక్ పనులను పర్యవేక్షించడం జరిగింది, వాకర్స్ కు స్పోర్ట్స్ మెన్ లకు ఉపయోగకరమైన వాలీబాల్ కోర్టు, షటిల్ కోర్టు, ఓపెన్ జిమ్, లకు కావలసిన లైటింగ్ మరియు, ఫోటో షూట్ కు కావలసిన విధంగా పార్కులను ఏర్పాటు చేయాలని, వారి ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు ఎస్కే గౌస్, ఎండి సత్తార్ పాష, శనగరపు కుమార్, పోశం శ్రీనివాస్, కాల్వల శ్రీనివాస్, భాను కమల్,రామాచారి, రాధాకృష్ణ, రవీందర్, రెడ్డి, ఏమర్సన్, శ్రీనివాస్, వాల్సన్, ఏడుకొండలు, స్పోర్ట్స్ మెన్స్ తదితరులు పాల్గొన్నారు.

## ముువ్వా సత్యం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన..తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 23 /తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం పాత మిట్టపల్లి గ్రామకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మువ్వా రోశయ్య సోదరుడు మువ్వా సత్యం అనారోగ్య కారణంగా మృతిచెందగా ఈ విషయం తెలుసుకున్న తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , కిసాన్ సెల్ అధ్యక్షు లు ఎర్రి కృష్ణారావు, కటికి కిరణ్, మోత్కూరు శ్రీనివాసరావు, కాపా మహేష్, అంజయ్య భూక్య, బుచ్చిబాబు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## కర్ణాటకలో సైబర్ నేరస్థుడి అరెస్టు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 23 (అక్షరంన్యూస్)**

మనీ లాండరింగ్ కేసులో అరెస్టు చేస్తామని ఖమ్మంకి చెందిన రిటైర్డ్ ఉద్యోగిని బెదిరించి, డిజిటల్ అరెస్టు చేసి సుమారు 1.12 కోట్ల రూపాయలు దోచుకున్న కేసులో వ్యక్తిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు కర్ణాటకలోని హుబ్లీలో అరెస్టు చేసినట్లు సి.పి. సునీల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం అర్బన్ మండలంలోని టీచర్స్ కాలనికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి అయిన నాగుల బ్రహ్మం కి ఫోన్ లో మనీ లాండరింగ్ పాల్పడారని, ముంబాయి పోలీసులమని, అరెస్టు చేస్తామని బెదిరించి, అక్టోబర్- 2024 లో ఫలు ధఫాలుగా సుమారు 1.12 కోట్ల రూపాయలు దోచుకున్న కేసులో రూ. 32 లక్షలు అకౌంటికి వెళ్ళిన మహ్మద్ జాఫర్ బెల్గాం, వయస్సు 40 సం" రాల వ్యక్తిని కర్ణాటకలోని హుబ్లీలో అరెస్టు చేసినట్లు, నిందుతున్ని సైబర్ క్రైమ్ కోర్టులో హాజరుపరిచి, రిమాండ్ కి తరలించారు అని తెలిపారు.

ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించి, కర్ణాటకలోని హుబ్లీలో నిందుతున్ని అరెస్టు చేసి, ఖమ్మంకి ట్రాన్సిట్ వారెంట్ ద్వారా తీసుకువచ్చిన సైబర్ క్రైమ్ డి. ఎస్పీ, సిహెచ్.ఆర్.వి. ఫణిందర్ ని, ఎస్సై రంజిత్ కుమార్ ని, సహకరించిన ఎస్సై విజయకుమార్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సి.పి.. అభినందించారు.

# నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-ప్రణాళికాబద్ధంగా విత్తనాల స్టాక్ అందుబాటులో పెట్టుకోవాలి**
**-అకాల వర్షాల నష్టాల నివారణ కోసం రైతులు రెండు వారాల పాటు ముందస్తు సాగు చేయాలి**
**-రైతులకు నష్టం కలిగిస్తే నిర్దాక్షిణ్యంగా కఠిన చర్యలు**
**-విత్తనాల విక్రయం లో ఈ పాస్ యంత్రాల వినియోగంపై రిటైలర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి మే -20 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లాలోని రైతులకు నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో విత్తనాల విక్రయం లో ఈ పాస్ యంత్రాల వినియోగంపై రిటైలర్లకు నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి కరుణాకర్, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేటి అవినాష్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పెద్దపల్లి జిల్లాలో విత్తనాల డీలర్లు నిబంధనలు పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే అమ్మాలని, రాబోయే సీజన్ లో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో రాబోయే వానాకాలం సాగుకు అవసరం అయ్యే విత్తనాలు ఏ ప్రాంతంలో ఎంత డిమాండ్ ఉంటుందో అంచనా వేసి దానికి అనుగుణంగా అక్కడ ఆ విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. వానాకాలం పంటకు అవసరమైన ఎరువులు, డీఏపి టన్నుల స్టాక్ అందుబాటులో ఉందని, డీలర్ల వద్ద ఉన్న స్టాక్ వివరాలను ఈ పాస్ యంత్రాల్లో అప్ డేట్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఎరువుల లభ్యత పై అసత్య ప్రచారాలు వ్యాప్తి చెందకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. గ్రీన్ మ్యాన్యుర్ స్టాక్ ను కూడా ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని అన్నారు.

గత 2 సంవత్సరాలతో పోలిస్తే ప్రస్తుతం రెండింతలు అధికంగా ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా పంట కాలాన్ని రెండు వారాలు ముందుకు జరపాలని కోరుతున్నామని, దానికి అనుగుణంగా అవసరమైన విత్తనాలు ఎరువులు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు.

రైతులకు ఎరువులు విత్తనాలు విక్రయించే సమయంలో పంట కాలాన్ని రెండు వారాల పాటు ముందుకు జరుపడం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ కోరారు. నకిలీ విత్తనాలు అమ్మే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు

రైతులకు విత్తనాలు అమ్మే సమయంలో నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. విత్తనాల బ్యాగ్ పై లేబుల్, నిల్వ చివరి గడుపు తేదీ మొదలగు వివరాలకు స్పష్టంగా తెలియజేసి అమ్మాలని అన్నారు. విత్తనాల అమ్మకం రికార్డ్ వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.విత్తనాలను లైసెన్స్ ఉన్న డీలర్లు, రిటైలర్లు మాత్రమే విక్రయించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ క్లస్టర్ పరిధిలో ఎవరైనా అనధికారంగా విత్తనాలు విక్రయిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే సంబంధిత డీలర్ల నుంచి రైతులకు శాస్త్రీయంగా నష్టపరిహారం అంచనా వేసి చెల్లించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

లిరాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేటి అవినాష్ రెడ్డి మాట్లాడుతూ,లి రైతులకు నేరుగా రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ నుంచి నాణ్యమైన విత్తనాలు అందే విధంగా కృషి చేస్తున్నామని, డీలర్లు సైతం ఈ విషయంలో పూర్తి స్థాయి సహకారం అందించాలని అన్నారు. రైతులకు ఎక్కడ నష్టాలు రాకుండా నాణ్యమైన విత్తనాలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.

రైతులకు ఊరు పేరు లేని విత్తనాలు అమ్మడానికి వీలు లేదని అన్నారు. దిగుబడి కూడా ప్రభుత్వ రంగ సంస్థలో తయారు చేసిన విత్తనం బాగా ఉందని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం విత్తనాల రకాలు అందుబాటులో ఉన్నాయని, పెద్దపల్లి జిల్లాలో కనీసం పదివేల క్వింటాళ్లు ప్రభుత్వ రంగ విత్తనాలు అమ్మాలని డీలర్లకు సూచించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మేనేజర్ విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, మండల వ్యవసాయ అధికారులు, డీలర్లు,తదితరులు పాల్గొన్నారు.



# యుద్ధప్రాతిపదికన పాలేరు సాగర్ యూటీ పనులు..







**ఎట్టి పరిస్థితుల్లోనూ జూలై 10లోగా నీటిని విడుదల చేయాల్సిందే..**
**పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన ...**
**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 23 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే పాలేరులోని నాగార్జున సాగర్ ఎడమ ప్రధాన కాలువ అండర్ టన్నెల్ ( యూటీ) నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని
రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

ఎట్టిపరిస్థితుల్లోనూ వచ్చే జూలై 10వ తేదీనాటికి పూర్తిచేసి వానాకాలం సీజన్‌కు రైతాంగానికి నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. శుక్రవారం మంత్రి, కూసుమంచి మండలం జుజ్జులరావుపేటలో జరుగుతున్న పాలేరు సాగర్ కాలువ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు సెప్టెంబర్‌లో పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం జుజ్జులరావు పేట సమీపంలో పాలేరు రిజర్వాయర్ దగ్గర ప్రధాన కాలువపై అండర్ టన్నెల్ (యూటీ) కొట్టుకపోయిందన్నారు. రైతులకు ఇబ్బంది కలగకూడదన్న ఆలోచనతో అప్పట్లో తాత్కాలిక ఏర్పాట్లు చేసి సాగునీటిని అందించడం జరిగిందని తెలిపారు.

శాశ్వత ప్రాతిపదికన రూ. 14.20 కోట్లతో ఈ యూటీ కాలువ మరమ్మతులను ప్రారంభించడం జరిగిందని, ఖమ్మం జిల్లాలో వ్యవసాయ రంగానికి జీవనాధారమైన ఈ కాలువ మరమ్మతులను పూర్తిచేసి సాగునీరు అందిస్తామని అన్నారు. దీనివలన ఖమ్మం జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుండగా, ఒక్క పాలేరు నియోజకవర్గంలో 1.33 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని మంత్రి తెలిపారు.

వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని అత్యంత ప్రాధాన్యతా క్రమంలో అవసరమైతే రోజుకు రెండు షిఫ్ట్‌ల క్రమంలో పనిచేసి గడువులోగా నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రి తనిఖీల సందర్భంగా ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, డిఇ రమేష్ రెడ్డి, అధికారులు, తదితరులు వున్నారు.

# గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలి

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మే 23:**
గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియంశ్రీహరి అన్నారు. మండలంలోని భాంజీపేటలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న గ్రామ దేవతల ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు శుక్రవారం జరిగిన బొడ్రాయి పండుగ ఉత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై బొడ్రాయికి జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దుర్గామాతా, ముత్యాలమ్మ, ఎల్లమ్మ గ్రామ దేవతలను దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతల కృపా కటాక్షాలు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, గ్రామసులందరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామ దేవతలను వేడుకున్నానని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు. లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గొరిగె భాగ్యరవి, చెరుకు రమేష్, గైవి శ్రీనివాస్, చెరుకు వెంకటేశ్వర్లు. బిక్షపతి, పగిడిపల్లి కృష్ణ, గొరిగె ఇస్తారి. లోనే శ్రావణ్ కుమార్, సిద్దేష్, రంగోజు ఈశ్వరయ్య, మల్లేష్, రాపోలు రామ్మూర్తి,లోనే రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ విద్యారంగానికి మూల స్తంభాలు



**భద్రాద్రి కొత్తగూడెం మే 23 (అక్షరం న్యూస్)**
జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ విద్యా రంగాన్ని నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించాలని, వారు పాఠశాల నాయకులుగా ఉపాధ్యాయులకు అకాడమిక్ మార్గదర్శకత్వం వహిస్తూ విద్యార్థిని విద్యార్థుల పట్ల సానుకూల దృక్పథంతో ఉంటూ నాణ్యమైన విద్యను పిల్లలకి అందించడంలో నిజమైన నాయకులుగా ఎదగాలని సూచించారు. కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణా కేంద్రంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ప్రధానోపాధ్యాయుల వృత్యంతర శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు మనసుపెట్టి పనిచేస్తే సాధించలేని కార్యం ఏది ఉండదని, పాఠశాలలో సమాజ భాగస్వామ్యం పెంచుతూ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో తమ పాత్ర పోషించాలని కోరారు. అంతకుముందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత పాల్వంచలో జరుగుతున్న జీవశాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని సందర్శించి మనుషుల నివాసానికి అనుకూలమైన ఈ భూగ్రహాన్ని రక్షించడంలో జీవశాస్త్ర ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని జీవశాస్త్రం చదవటం అంటే కేవలం డాక్టర్ గా స్థిరపడటం అనే ఒక అపోహ నుండి బయటపడి ఎన్నో వినూత్నమైన కోర్సులను అధ్యయనం చేస్తూ మానవాళికి అవసరమైన సహజ సిద్ధమైన ఆహార పదార్థాలను మొక్కల ద్వారా అందించడం ఒక ప్రధాన బాధ్యతగా తీసుకోవాలని కోరారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో వినియోగించి విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని ఉద్భోదించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, జీవశాస్త్ర శిక్షణా కేంద్ర ఇంచార్జ్ ఏ. పద్మలత, రాష్ట్ర పరిశీలకులు శ్రీహరి, రిసోర్స్ పర్సన్లు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత....

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార,**
**చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**
**ప్రజలను ఒప్పించి అభివృద్ధి పనులను పూర్తి చేయాలి..**
**ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 2వ డివిజన్ పాండురంగాపురంలో స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**







ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 23 (అక్షరంన్యూస్)

అభివృద్ధిలో ముందంజలో ఉన్న ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యతని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి, మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 2వ డివిజన్ లోని పాండురంగాపురంలో పర్యటించి కోటి రూపాయలతో నిర్మించనున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పాండురంగాపురం ఖమ్మం నగరానికి దూరంగా ఉండేదని, నేడు కాలక్రమేణా అభివృద్ధి చెంది నగరంలో కలిసిపోయిందని అన్నారు. రెండు, మూడవ డివిజన్ లో అవసరమైన అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం చేపట్టాలని అన్నారు.

ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల, రాజీవ్ యువ వికాసం వంటి పథకాలను అమలు చేయాలని అన్నారు. రోడ్డు వెడల్పు, డ్రైయిన్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులు ప్రజలను ఒప్పించి చేయని పక్షంలో నగరవాసులు వరదల సమయంలో మరొకసారి ఇబ్బందులకు గురవుతారని మంత్రి తెలిపారు.

50 సంవత్సరాల కాలం ఖమ్మం నగరం అభివృద్ధిని అంచనా వేస్తూ అవసరమైన త్రాగునీరు, రోడ్లు, ఇతర మౌళిక వసతులు కల్పన చేయాలని అన్నారు. వర్షాకాలం రానున్న నేపథ్యంలో మురికి కాల్వలను శుభ్రం చేయాలని అన్నారు. పాండురంగాపురం ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుతూ, మొక్కలు పెంచుకుంటే మనకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు.

ప్రజలను ఒప్పించి అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, స్థానిక కార్పొరేటర్, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఆటంకాలను అధిగమించాలని అన్నారు. డ్రైయిన్ నిర్మాణ పనులకు వెంటనే పెగ్ మార్కింగ్ చేయాలని అన్నారు ప్రభుత్వ భూములు ఆక్రమణ గురి కాకుండా చూడాలని అన్నారు.

నగరంలో మంజూరు చేసిన అభివృద్ధి పనులు గ్రౌండింగ్ కావాలని, ప్రభుత్వం విడుదల చేసే నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, త్రాగునీటి సరఫరా కోసం మరో 220 కోట్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు.

ఖమ్మం నగరానికి చుట్టు పక్కల జాతీయ రహదారులు వచ్చాయని, రైల్వే కనెక్టివిటీ ఉందని, మంచి వైద్య సదుపాయాలు, విద్యా సంస్థలు ఏర్పడ్డాయని, వైద్య కళాశాల, స్టేడియం నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు. నగరం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రశాంతంగా, పరిశుభ్రంగా ఉంచే బాధ్యత అందరిపై ఉందని అన్నారు
మతాలు, కులాల మధ్య గొడవలు పెట్టి పబ్బం గడుపుకోవాలి అనుకునే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి తెలిపారు. ప్రజలంతా సోదరుల్లా కలిసి ఉంటేనే ఆనందంగా ఉంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం ఆర్డిఓ నరసింహారావు, కార్పోరేటర్ లు మలీదు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళి, సైదులు, దుద్దుకురి వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో నివసించే యువత అన్ని రంగాల్లో ముందుండాలి

## ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం మే 23 (అక్షరం న్యూస్)**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లాలోని గిరిజన ప్రాంతాలు మరియు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు,మైదాన ప్రాంతాల్లోని వలస గిరిజన యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. ఇందులో భాగంగానే శుక్రవారం దమ్మపేట పోలీసుల ఆధ్వర్యంలో దమ్మపేట మండలంలోని కొండ రెడ్ల గ్రామమైన పూసుకుంటలో ఉండే 12 మంది యువకులకు దమ్మపేట పోలీసుల ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్సులను ఇప్పించడం జరిగినది. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా వారికి లైసెన్స్ కాపీలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో, ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువతకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా ఉంటుందని తెలిపారు. వారికి క్రీడా పోటీలు నిర్వహించడం, ఉద్యోగాలు సాధించేలా వారిని ప్రోత్సహించి కోచింగ్ ఇప్పించడం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఎంతోమంది ఏజెన్సీ ప్రాంత యువత మద్యానికి బానిసలై వాహనాలను నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురై తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అన్నారు. కనీసం డ్రైవింగ్ లైసెన్సులు కూడా లేకుండా పోలీసుల వాహన తలిఖీలలో పట్టుబడుతున్నారని అన్నారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాలలో నివసించే యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్స్ లను ఇప్పించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం పూసుకుంట గ్రామ యువతను వారి గ్రామ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.



# మెగా జాబ్ మేళాను నిరిగ్యోగి యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలి..

## యువజన కాంగ్రెస్ నాయకులు పమ్మి అశోక్

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 23 /వైరా (అక్షరంన్యూస్)**
మెగా జాబ్ మేళాను నిరిగ్యోగి యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని యువజన కాంగ్రెస్ నాయకులు పమ్మిఅశోక్ తెలియజేశారు..ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పక్షాన వైరా నియోజకవర్గంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకులు వైరా లో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సారథ్యంలో సింగరేణి సంస్థల సహకారంతో వైరా నియోజకవర్గంలో భారీ ఎత్తున నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాలను నిరుద్యోగ యువత యువకులు సద్వినియోగం చేసుకోవాలని నిరుద్యోగ యువతీ యువకులకు మంచి ఉజ్వల భవిష్య తీయడానికి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ భారీ ఎత్తున మగా జాబ్ మేళాలు 90 కార్పొరేట్ కంపెనీలను వైరా నియోజకవర్గ కేంద్రానికి తీసుకువచ్చి ఉద్యోగ కల్పన చేస్తున్న ఎమ్మెల్యే కి ప్రత్యేకమైన ధన్యవాదాలు ఈ యొక్క సదవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరుకుంటున్నారు. కార్యక్రమంలో పాలేటి నరసింహారావు, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర గోపి, మల్లు రామకృష్ణ, ధరవత్ శంకర్ నాయక్, కంభంపాటి సత్యనారాయణ, కుమ్మరికుంటల ఉపేందర్, చల్లగొండ్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జన ప్రసాద్ ని కలిసిన ఉమ్మడి రాష్ట్రాల ఐఎన్టీయూసీ కార్యదర్శి పూసాల తిరుపతి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సింగరేణి ఎన్టీపీసీ ఆర్ ఎఫ్ సి ఎల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మిక సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర మినిమం వేజ్ బోర్డ్ అడ్వైజర్ చైర్మన్ జనక్ ప్రసాద్ ను ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి కార్యదర్శి పూసాల

తిరుపతి కోరారు. శుక్రవారం జనక్ ప్రసాద్ నివాసంలో ఆయనను కలుసుకున్నారు. ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికులకు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం విఫలమైందని, కార్మిక సమస్యల పరిష్కారం కోసం దృష్టి సారించాలని ఆయన కోరారు. ఎన్టిపిసి లో గతంలో జరిగిన ఒప్పందాలు ఇంకా అమలు కావడం లేదని ఆయన తెలిపారు. తెలంగాణ థర్మల్ పవర్ స్టేషన్లో కాంట్రాక్ట్ కార్మికుల నియామకం పూర్తయిన తర్వాత కాంట్రాక్టర్ మారితే కార్మికులను తొలగిస్తున్నారని ఈ విధానం సరైంది కాదని ఆయనకు చెప్పారు. రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్లో ఉన్న విధంగానే ఒకసారి ఉద్యోగంలో చేరిన కాంట్రాక్ట్ కార్మికున్నీ తొలగించే అధికారం కాంట్రాక్టర్లకు ఉండకూడదని అన్నారు. గత 30 ఏళ్లుగా కాంట్రాక్టర్ మారిన కార్మికులు మార్చకూడదని ఎన్నో ఒప్పందలు పోరాటాలు జరిగాయని ఆయనకు గుర్తు చేశారు. ఈ విషయంలో జోక్యం చేసుకొని ఎన్టీపీసీ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. ఎన్టిపిసి లో ఉన్న పాఠశాలల్లో కాంట్రాక్ట్ కార్మికులకు ఫీజులో రాయితీ కల్పించాలని ఆయన కోరారు.

## మరిపెడలో నూతన వధూవరులను ఆశీర్వదించిన ... ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 23 (అక్షరంన్యూస్)**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వెంకంపాడు గ్రామానికి చెందిన తప్పెట్ల పెద్ద వెంకన్న కుమారుడు ప్రవీణ్ కుమార్ వివాహం మరిపెడ బంగ్లాలోని భార్గవ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరగ్గా.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి హాజరై.. నూతన వధూవరులను ఆశీర్వదించారు. అంతకుముందు ఆర్ అండ్ బీ అతిథి గృహంలో పార్టీ నాయకులను కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు రామ్ లాల్, సత్యనారాయణ రెడ్డి, చాపల యాదగిరి రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్, కుడితి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా ను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ ప్రచారం..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 23/ వైరా ( అక్షరంన్యూస్)**

వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో వైరా ప్రభుత్వ పాఠశాలలోని జరగబోయే జాబ్ మేళా కార్యక్రమానికి నిరుద్యోగులు అందరూ హాజరు అయి ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని వైరా మున్సిపాలిటీ పరిధిలోని 1 వ వార్డ్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన వైరా టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దార్ణ రాజశేఖర్, వీరంశెట్టి సీతారాములు ఈ కార్యక్రమంలో 1 వ వార్డ్ కాంగ్రెస్ నాయకులు దుగ్గిరాల జాకోబు, కురిసేటి నడిపి, దురి శెట్టి నరసింహారావు, ముత్యాల కోటి, మోర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు....

## మైనర్ల చేతికి మొబైల్స్ , బైకులు ఇవ్వద్దు.. నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడపొద్దు..

### వైరా ఎస్సై రామారావు

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 23/ వైరా (అక్షరంన్యూస్)**



తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు మొబైల్స్ ఇవ్వద్దని వైరా ఎస్సై పి రామారావు అన్నారు, ఈ సందర్భంగా పి రామారావు మాట్లాడుతూ వాహనాలను తోలేటప్పుడు ఆ వాహనాలకు నెంబర్ ప్లేట్స్ లేకుండా తోలవద్దని నెంబర్ ప్లేట్స్ లేకుండా రోడ్లపై వాహనాలు కనిపిస్తే కేసులు నమోదు చేస్తాం, ద్విచక్ర వాహనాలతో పెద్దపెద్ద సై లెన్ సర్ సౌండ్ చేస్తూ నడపవద్దని అలా నడిపే వాహనాలు సీట్ చేయడం జరుగుతుందని తెలిపారు, ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలి మైనార్టీ తీరని పిల్లలకు ద్విచక్ర వాహనాలను ఇవ్వవద్దని, అదేవిధంగా పిల్లలకు సెల్ ఫోన్లు ఇచ్చి వారి భవిష్యత్తును పాడుచేయొద్దని సూచించారు. రోడ్లపై సైలెన్సర్ శబ్దాలు చేసుకుంటూ అతివేగంగా వాహనాలు నడుపుతున్నారని అలా అతివేగంగా వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణం అవుతాయని తెలిపారు, ముఖ్యంగా యువత మద్యం మత్తులో వాహనాలు నడపద్దని ఆయన సూచించారు.

## కేసీఆర్ పై కక్ష సాధింపు చర్యలకు

# తగిన మూల్యం తప్పదు..

**ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల ప్రాజెక్టుగా కాళేశ్వరం..**

**దేశానికి అన్నం పెట్టే స్థితికి చేరుకున్న తెలంగాణ రాష్ట్రం..**

**వరి ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం...**

**పోడు భూముల రైతులకు న్యాయం చేసిన ఘనత కేసీఆర్ సర్కార్..**

**బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు..**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 24/ వైరా (అక్షరంన్యూస్)**

ప్రపంచంలోనే ఎత్తిపోతల ప్రాజెక్టుగా చరిత్రకెక్కిన కాళేశ్వరం నిర్మాణంపై అవినీతి పేరిట గులాబీ అధిపతి కేసీఆర్ పై కక్ష సాధింపు చర్యలు సిగ్గుచేటని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు విమర్శించారు. ఆయన ఒక ప్రకటనలో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో ధాన్యం దిగుబడిలో రాష్ట్రం ఆదర్శంగా నిలువగా, కెసిఆర్ ప్రత్యేక కృషి ఫలితంగా దేశానికి తెలంగాణ రైతు అన్నం పెట్టే స్థితికి చేరుకున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు నివారించివారిని ఆర్థికంగా బలోపేతం చేయగా, జీర్ణించుకోలేని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసిఆర్ కుటుంబంపై కక్షగట్టి కుట్రపూరిత చర్యలు చేపడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.

రూ80 వేల కోట్లతో చేపట్టిన అతిపెద్ద ప్రాజెక్టు లో చిన్న చిన్న లోపాలు సహజమని, అయితే వాటిని సాకుగా చూపుతూ కోడిగుడ్డుపై ఈకలు పీకే ప్రయత్నం సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నట్లు ఆరోపించారు. అంతేకాకుండా ప్రాజెక్టుల నిర్మాణంతో అధిక దిగుబడిరాగా, ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ సర్కార్ చేతులెత్తేసినట్లు తెలిపారు. ఓవైపు అకాల వర్షాలు పడుతున్నప్పటికీ అధికార యంత్రాంగం పట్టించుకున్న దాఖలాలులేవని, అన్నదాతలు రోడ్లపై ఆవేదన వ్యక్తం చేస్తున్నప్పటికీ కనికరించకపోతుండడం సిగ్గుచేటని నిలదీశారు. ముఖ్యంగా ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారెంటీలు ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి అమలులో చేతులెత్తేయగా, గత ప్రభుత్వ పథకాలు సైతం అమలు చేయలేని దుస్థితికి చేరుకున్నట్లు ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచాల్సిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను తప్పుదోవపట్టించే విధంగా డైవర్షన్ రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుతున్నట్లు పేర్కొన్నారు. కాగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పోడు భూములు రైతులకు పట్టాలు అందించి పొజిషన్ చూపించగా, ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతో ఆ రైతులను అటవీ అధికారులు వేధిస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టులు, చట్టాలపై తమకు పూర్తి నమ్మకం ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావులపై ఎన్ని అక్రమ కేసులు బనాయించిన నిర్దోషిగా బయటపడడం ఖాయమని వివరించారు.

## ఫోన్ చేస్తే చాలు ఇంటికొచ్చి

# ప్యాక్ తీసుకెళ్లి విదేశాలకు పంపిస్తాం..

### 'ఖని'లో అంతర్జాతీయ కొరియర్ వీకే లాజిస్టిక్ హబ్ ప్రారంభం.

**జతి నగర్ ఎన్టిపిసి మే 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వివిధదేశాల్లో ఉన్న పిల్లలకు,మీ బంధువులకు ఎలాంటి వస్తువు లైనా పంపించే సదవకాశాన్ని వీకే లాజిస్టిక్స్ హబ్ ద్వారాకల్పించడం జరుగుతుందని వీకే లాజిస్టిక్స్ హబ్ డైరెక్టర్ వేముల విక్రమ్ రెడ్డి, గోదావరిఖని మేనేజర్ బోయ వేణు మాధవ్ వెల్లడించారు.శుక్రవారం గోదావరిఖని మార్కండేయ కాలనీ అపోలో ఫార్మసీ పైన వినూత్న రీతిలో పారిశ్రామిక ప్రాంతంలో ఇప్పటి వరకు లేని విదేశాలకు కొరియర్ ద్వారా వస్తువులు పంపించే వీకే లాజిస్టిక్స్ హబ్ ను లాంఛనంగా ప్రారంభించారు.విదేశాల్లో ఉన్న బంధువులకు, పిల్లలకు ఎలాంటి వస్తువులైనా పంపించే సదవకాశాన్ని వికె లాజిస్టిక్స్ హబ్ ద్వారా సువర్ణ అవకాశం కల్పించారు.వీకే లాజిస్టిక్స్ హబ్, ఇంటర్నేషనల్ కొరియర్ సర్వీస్ షాప్ లో పూజ కార్యక్రమాల అనంతరం హబ్ డైరెక్టర్, గోదావరిఖని మేనేజర్ రిబ్బన్ కట్ చేసి సర్వీస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరిఖని పట్టణంలో పూర్తిస్థాయిలో విదేశాల్లో ఉన్న బంధువులకు, వారి పిల్లలకు పచ్చళ్ళు, మెడిసిన్స్,తినుబండారాలు, డాక్యుమెంట్ లు,గిఫ్ట్ ఆర్టికల్స్ పంపించించే సౌకర్యాన్ని అతితక్కువ ఫీజుతో కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఒక్క ఫోన్ కాల్ తో మీ ఇంటివద్దకే వచ్చి మీ పార్సిల్ ను తీసుకొని విదేశాలకు వారం రోజులుగా చేరవేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు భోగ సతీష్ బాబు అంతర్గాం ఎస్ఐ వెంకటస్వామి తదితరులు ప్రముఖులు పాల్గొన్నారు.







## వైరా నాయి బ్రాహ్మణ సంఘం యూత్ కమిటీ అధ్యక్షుడిగా ఎల్లమందల అశోక్ ..

### ఉపాధ్యక్షుడిగా ఉబ్బనపల్లి సాంబ...





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 23 /వైరా (అక్షరంన్యూస్)**

వైరా నాయి బ్రాహ్మణ సంఘం యూత్ కమిటీ అధ్యక్షుడిగా ఎల్లమందల అశోక్ ఉపాధ్యక్షుడిగా ఉబ్బనపల్లి సాంబ వారు ని ఎన్నుకున్నారు.ఖమ్మం జిల్లా కన్వీనర్ నంద్యాల నరసింహారావు ఆధ్వర్యంలో వైరా మున్సిపల్ పరిధిలోని నాయి బ్రాహ్మణ యూత్ కమిటీ వేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ కార్యక్రమానికి జిల్లా నాయకులు రావులపాటి శ్రీనివాసరావు ,ఖమ్మం పట్టణ అధ్యక్షులు ఎలమందలు జగదీష్ ,కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు , మున్సిపాలిటీ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కుదురుపాక వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వైరా మండల అధ్యక్షులు గా కుదురుపాక దర్గయ్య, యూత్ కమిటీ అధ్యక్షులు గా ఎలమందల అశోక్ ని ఎన్నుకొని కమిటీ నిఎన్నుకున్నారు . ఈ కార్యక్రమంలో వైరా పట్టణ నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు అధ్యక్షులు .ఎలమందల అశోక్, ఉపాధ్యక్షులు సాంబ, కార్యదర్శి ఎర్ర నాగులు సతీష్ ,పోషధికారి. మంచి కంటి శంకర్ జాయింట్ సెక్రెటరీ జంపాల ప్రభాకర్ , కార్యవర్గ సభ్యుల కుదురుపాక శ్రీకాంత్, గుండె మెడ గోపి, వెదురుపాక నాగరాజు కొంగర సత్యనారాయణ, మంచి కంటి నరేష్, ఎర్ర నాగులు వెంకటకృష్ణ, తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల ఏకరూప దుస్తులు కుట్టిన దుస్తులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసిన.. జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ సత్యనారాయణ





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 23/ వైరా (అక్షరంన్యూస్)**

విద్యార్థుల ఏకరూప దుస్తులు కుట్టడం పూర్తి శుక్రవారం ఏన్కూర్ లోని పాఠశాలల విద్యార్థుల దుస్తులు కుట్టే కేంద్రానికి వెళ్లి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ సత్యనారాయణ పరిశీలించడం జరిగిందని ఏనుకూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే సైదయ్య తెలిపారు. .ఏన్కూరు మండలానికి చెందిన దాదాపు అన్ని పాఠశాలల దుస్తులు ఈ కుట్టు కేంద్రంలోని కుట్టడం జరుగుతుందని, దాదాపు 90% పాఠశాలల దుస్తులు కుట్టడం జరిగిందని తెలిపారు. విద్యాశాఖ అధికారి కుట్టిన దుస్తులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. సకాలంలో చక్కగా కుట్టినందుకు టైలర్ ను అభినందించారు.మిగిలిన 10 శాతం దుస్తులను కూడా కుట్టి ఈ నెల చివరి కల్లా పాఠశాలలకు అందించాలని కోరారు. ఈ సందర్భంగా దుస్తులు కుట్టడం పూర్తయిన ప్రాథమిక పాఠశాల ఏనుకూరు, హరిజనవాడ ప్రాథమిక పాఠశాల, ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాల, నాచారం ఎస్టి కాలనీ ప్రాథమిక పాఠశాల ,గంగుల నాచారం ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వారి పాఠశాల లకు సంబంధించిన కుట్టిన దుస్తులను ప్రధానోపాధ్యాయులకు అందించారు. వీరి వెంట మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి రహీం బి ,ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు ,మోతిలాల్ ,జయ, హథిరాం, గోపి ఉపాధ్యాయులు బి వెంకటేశ్వర్లు సిఆర్పి కృష్ణ ప్రసాద్ లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని సర్కారీ దవాఖానల్లో పనిచేసే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది కష్టాన్ని కాంట్రాక్టర్లు దోచుకుంటున్నారు



## సర్కారీ దవాఖానాల కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది గగ్గోలు మద్దెల దినేష్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రాష్ట్రంలోని సర్కారీ దవాఖానల్లో పనిచేసే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది కష్టాన్ని కాంట్రాక్టర్లు దోచుకుంటున్నారని ఇచ్చే అరకొర జీతంలోనూ కోత పెడుతున్నారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంట్రాక్టర్ వారి లెక్కల్లో మాత్రం పూర్తిగా చెల్లిస్తున్నట్లు చూపుతున్నారని ఇలా నెలకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.2.60 కోట్లకు పైగా దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా సర్కారీ దవాఖానాల్లో 10 వేల మందికిపైగా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది శానిటేషన్, సెక్యూరిటీ, పేషంట్ కేర్ విభాగాల్లో పనిచేస్తున్నారన్నారు. ఒక్క హైదరాబాద్‌లోనే సుమారు 4 వేల మంది ఉన్నారు. మొదట్లో వీరికి వేతనాలు చాలా తక్కువ. ఆ తర్వాత పీఆర్సీ మేరకు వేతనాలు పెంచారు. ఈ మేరకు 11 జూన్ 2021న అప్పటి ప్రభుత్వం జీవో నంబరు 60 విడుదల చేసింది. గ్రేడ్-1 వర్కర్ల కింద వచ్చే వీరికి రూ.15,600 వేతనం ఇవ్వాలని పేర్కొంది అన్నారు. ఇందులో పీఎఫ్, ఈఎస్ఐ క్రింద రూ.3,507 కట్ చేయాలని మిగిలిన రూ.12,093ను వర్కర్ల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలి. కానీ అలా జరగడం లేదు. ప్రస్తుతం కేవలం రూ.11,000 మాత్రమే జమ చేస్తున్నారు. మిగిలిన రూ.1,093 మ్యాన్‌పవర్ ఏజెన్సీల కాంట్రాక్టర్లు నొక్కేస్తున్నారని ఆరోపించారు. ఇదొక్కటే కాదు నిబంధనల మేరకు వర్కర్ల వేతనాల నుంచి పీఎఫ్ కింద 12 శాతం, ఈఎస్ఐ క్రింద 0.75 శాతం మాత్రమే కట్ చేయాలి. దీనికి మ్యాన్‌పవర్ ఏజెన్సీ పీఎఫ్ లో తన వాటా కింద 13.25 శాతం, ఈఎస్ఐ కోసం 4 శాతం జమ చేయాలి. వర్కర్లు, ఏజెన్సీ వాటా కలిపి 30 శాతం ఉండాలి. కానీ మొత్తం 30 శాతాన్ని వర్కర్ల వేతనాల్లోనే కోత పెడుతున్నారని అగ్రహం వ్యక్తం చేసారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు ప్రతి నెలా సుమారు రూ.2.60 కోట్లు కోల్పోతున్నారు. దీనిపై కార్మిక సంఘాల నేతలు పలుమార్లు వైద్య విద్య సంచాలకులు, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. గతేడాది కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శిని కలసి జీవో ప్రకారం వేతనాలు అందడం లేదని, చర్య తీసుకోవాలని కోరారు. అయితే గత సర్కారు స్పందించలేదు. ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో మరోమారు కార్మికులంతా ఇటీవల డీఎంఈని కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకోవాలని కేంద్ర కార్మిక శాఖ ఉన్నతాధికారులకు కూడా లేఖలు రాశారు. కార్మికుల వేతనాల నుంచి పీఎఫ్, ఈఎస్ఐ పేరిట కట్ చేస్తున్న మొత్తాన్ని కూడా సరిగా జమ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఒక్కో కార్మికుడి వేతనం నుంచి ఆ రెండిటి పేరిట రూ.5,507 కట్ చేయడం సరికాదన్నారు. లిపడకల సంఖ్యకు తగ్గట్లు సిబ్బంది ఏరీ ప్రభుత్వం నిబంధనల ప్రకారం సర్కారీ దవాఖానల్లో ప్రతి వంద పడకలకు కచ్చితంగా 45 మంది శానిటేషన్, పేషెంట్‌కేర్, సెక్యూరిటీ సిబ్బంది ఉండాలి. కానీ ఎక్కడా కూడా ఈ నిష్పత్తిలో వర్కర్లు ఉండటం లేదు. గత ప్రభుత్వ హయాంలో వీరికి న్యాయం జరగలేదు కనీసం ఈ కొత్త ప్రభుత్వమైనా న్యాయం చేయాలి అని డిమాండ్ చేసారు. పీఎఫ్, ఈఎస్ఐ వాటాను కూడా వర్కర్ల వేతనాల నుంచే కట్ చేయడం అన్యాయం. దీనిపై డీఎంఈ గారు, కార్మిక శాఖ కమిషనర్ గార్లు స్పందించాలని, వారికి కనీసం కొత్త ప్రభుత్వమైనా అన్ని విధాలుగా న్యాయం చేయాలని వారు డిమాండ్ చేసారు. కార్మికులు కష్టాన్ని శ్రమను దోచుకుంటున్న, మరియు నెల నెల కార్మికులకు వేతనాలు ఇవ్వని కాంట్రాక్టు సంస్థలను బ్లాక్ లీస్టో పెట్టాలని దినేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## తెలంగాణ విద్యుత్ జెన్కో సీఈవోని కలిసిన రామగుండం ఎమ్మెల్యే



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ జెన్కో సీఈఓగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన హరీష్ ని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ శుక్రవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన హరీష్ కి పుష్పగుచ్ఛం అందించి, భవిష్యత్తులో వారి సేవలు సంస్థ అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. రామగుండం 1ఇ800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం (పవర్ ప్లాంట్) గురించి వివిధ అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ చర్చలో ప్రాజెక్టు పురోగతి, ఆర్థిక సమర్థత, పర్యావరణ అనుమతులు, శాశ్వత ఉద్యోగాల అంశాలు మరియు స్థానికులకు ప్రయోజనాలు వంటి కీలక అంశాలను సిఎండి దృష్టికి తీసుకెళ్లారు. ప్రాజెక్టు వేగవంతంగా పూర్తికావడం ద్వారా రాష్ట్ర విద్యుత్ అవసరాలను తీర్చడమే కాకుండా, స్థానిక అభివృద్ధికి తోడ్పడేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి ప్రతిస్పందిస్తూ, ప్రాజెక్టుకు పూర్తి మద్దతు ఉంటుందని, సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తామని హామీ ఇచ్చారు.

## మందకృష్ణ మాదిగ గారికి శుభాకాంక్షలు తెలియజేసిన కొండల రాజేందర్ కుమార్ మాదిగ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పద్మశ్రీ అవార్డును స్వీకరించడానికి ఢిల్లీకి తెలంగాణ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ కి బయలుదేరిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ని రామగుండం రైల్వేస్టేషన్లో ముందస్తుగా కలిసి ఎమ్మార్పీఎస్ అనుబంధ ఎం ఎస్ పి పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి కొండల రాజేందర్ కుమార్ మాదిగ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఉద్యమ సంస్థను స్థాపించి 30 సంవత్సరాలు సుదీర్ఘంగా పోరాటం చేస్తు ప్రజలకు ఉపయోగపడే అనేక పథకాలు తీసుకొచ్చారు ఉదాహరణ ఆరోగ్యశ్రీ, వికలాంగుల పింఛన్లు, వృద్ధుల వితంతుల పింఛన్లతోపాటు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఇలా చెప్పుకుంటూ పోతే చాలావున్నవి అనేక విజయాలు సాధిస్తూనే ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ సాధించిన పోరాటయోధుడు గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి త్యాగాలను గుర్తించి భారత ప్రభుత్వం అత్యున్నత గౌరవప్రదమైన పద్మశ్రీ అవార్డును ప్రకటించింది ఈ సందర్భంగా ఈనెల 27వ తారీకు నాడు ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదగా గౌరవ మన్యశ్రీ మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డును స్వీకరించబోతున్న శుభ సందర్భంగా రామగుండం రైల్వేస్టేషన్లో మందకృష్ణ మాదిగను కలిసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి వేలవంతులు లక్ష డబ్బులు మహాకళ ప్రదర్శన నిర్వహణ కమిటీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రముఖ వాగ్గేయకారు రామంచ భరత్ గారు సలిగంటి రవికుమార్ అబ్దుల్ సలీం రామంచ భరత్ మంద శివ పాల్గొన్నారు.

## కన్నాల గ్రామ నివాసి తిరునహరి శ్రీనివాస్ కు సేవా పురస్కారం.



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కన్నాల గ్రామ నివాసి సేవ కుడు పురోహితులైన శ్రీనివాస్ కు వసుంధర విజ్ఞాన మండలి సేవా పురస్కరం ప్రకటించింది.

తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన.. గతంలో కమ్యూనిస్టుపార్టీలో పనిచేసి.. పేద ప్రజల కోసం.. రైతు కూలీ సంఘం లో పనిచేసి.. ఇళ్ల స్థలాల పోరాటయోధుడు.. పలు సామాజిక అంశాలపై తనవంతు పాత్ర పోషిస్తున్న.. పురోహితులు తిరునహరి శ్రీనివాస్ గారికి వసుంధర విజ్ఞాన వికాస మండలి కమిటీ జూరీ కమిటీ అభినందనలు తెలుపుతూ జూన్10వ తేదీన హైదరాబాదులో రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమానికి ఆహ్వానం పలుకుతూ ఈ యొక్క పురస్కారానికి ఎంపిక చేసింది... తిరునహరి శ్రీనివాస్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు దేవీ లక్ష్మీ నరసయ్య.

## గోదావరిఖని కళోత్సవాలను విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు




**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ ప్రభుత్వము భాషా సాంస్కృతిక శాఖ గోదావరి కళా సంఘాల సమాఖ్య సంయుక్త నిర్వహణలో గోదావరి కళా సంఘాల సమాఖ్య 37వ ఆవిర్భావ వేడుకలు సందర్భంగా గోదావరిఖని కాళోత్సవాలు ఈనెల 17వ తారీఖున సింగరేణి ఆర్ సి ఓ ఏ క్లబ్ లో ఘనంగా నిర్వహించడానికి సహకరించిన కళాకారులకు నిర్వాహకులకు కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉత్సవాల నిర్వహణకు సాంస్కృతిక శాఖ నుండి ఆర్థిక సాయం అందించిన కల్చరల్ డైరెక్టర్ కవి సాహితీవేత్త డాక్టర్ శ మామిడి హరికృష్ణ కి మరియు తెలంగాణ జన జానపద వృత్తి కళాకారుల సమాఖ్య అధ్యక్షులు గుండ్ల కృపాదానం కి నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేసినారు. ఉత్సవాలకు హాజరై ప్రారంభించిన సమాఖ్య వ్యవస్థాపక సభ్యులు బొంకూరి మధు రేణిగుంట్ల రాజమౌళి కి పూర్వ అధ్యక్షులు జాన్ సామ్యూల్ కి ప్రధాన కార్యదర్శి దామర శంకర్ కి ముఖ్య సలహాదారులు కాశిపాక రాజమౌళి కి కూడా కృతజ్ఞతలు తెలిపారు.

సాయంత్రము ఉత్సవాల ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సభా కార్యక్రమాలను ప్రారంభించిన మన రామగుండం శాసనసభ్యులు కళాభిమాని రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ వారితో పాటుగా పాల్గొన్న గౌరవ అతిధులందరికీ కూడా ధన్యవాదాలు కూడా ధన్యవాదాలు తెలియజేసినారు. వీరితోపాటుగా పాల్గొన్న కళాకారులందరికీ తల్లిదండ్రులకు మేకప్ మేన్ లకు నాట్య గురువులకు ఆర్కెస్ట్రా వారికి కవులు కళాకారులు కళాభిమానులకు పురస్కారాలను అందుకున్న వారికి ప్రెస్ అండ్ మీడియా మిత్రులు అందరికీ కూడా శుక్రవారం గోదావరి కళా సంఘాల సమాఖ్య స్ఫూర్తి భవన్లో జరిగిన సమాఖ్య సమావేశంలో కళాకారులందరూ అభినందనలు తెలిపారు.

-ఈ కార్యక్రమంలో కళా సంఘాల అధ్యక్షులు కనకం రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సమాఖ్య సలహాదారులు కాసిపాక రాజమౌళి ప్రచార కార్యదర్శి నాగుల శ్రీనివాస్ కృషి కల్చరల్ ఆర్ట్స్ కళాకారులు అట్లా జగ్గయ్య బీరుక లక్ష్మణ్ మొదలగువారు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి....

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### మే 27 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం

### కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన జాగ్రత్తలు పాటించాలి

### భారీ వర్షాల నేపథ్యంలో పాటించాల్సిన అప్రమత్తత పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి మే -23: అక్షరం న్యూస్**

రానున్న 3 నుంచి 4 రోజులపాటు పెద్దపల్లి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా మన పెద్దపల్లి జిల్లాలో మే 27 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు, ధాన్యం కొనుగోలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. రైతులు భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, విక్రయించని ధాన్యం భద్రపర్చుకోవాలని, వాతావరణంలో వస్తున్న మార్పులను గమనిస్తూ ఉండాలని, వర్షాలు కురిసే నేపథ్యంలో ధాన్యం తడువకుండా టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు.

## వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని డయాలసిస్ పేషంట్‌కు ఆపన్న హస్తం




**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తమ పెళ్లి రోజు సందర్భంగా సూర్యదేవర వెంకటేశ్వరరావు దంప తులు పుణ్యకార్యానికి పూనుకున్నారు. డయాలసిస్ పేషంట్ కు సంవత్సరం పాటు ప్రతి నెల పెన్షన్ ఇచ్చేందుకు ముందుకు వచ్చారు గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని శ్రీరామ విద్యానికే తన్ హైస్కూల్ కరస్పాండెంట్ సూర్యదేవర జ్యోతి వెంకటేశ్వరరావు 44వ వివాహ వార్షికోత్సవం సందర్భ ం గా అద్భుతమైన పుణ్యకార్యానికి రూపు దాల్చారు. తిలక్ నగర్ లో నివాసముండే రాజ్ కుమార్ గద్దల డయాలసిస్ వ్యాధితో బాధపడుతున్నాడు. ఆదుకోవడానికి ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న రాజకుమార్ ని హక్కున చేర్చుకొని ప్రతినెల పెన్షన్ రూపంలో రూ.521 ఇస్తానని జ్యోతి వెంకటేశ్వరరావు మాట ఇచ్చారు. శుక్రవారం రాజకుమార్ కు పెన్షన్ డబ్బులు రూ.521 అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతలు ఎవరైనా ముందుకు వచ్చి తనను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భరోసా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు నసీమా, పాఠశాల సిబ్బంది, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యూటీ పనులను పరిశీలించిన మంత్రి పొంగులేటి..





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 23 (అక్షరంన్యూస్)**
కూసుమంచి : పాలేరు సాగర్ కాలువ వద్ద జరుగుతున్న యూటీ పనులను తెలంగాణ రెవెన్యూ,గృహనిర్మాణ,సమాచార శాఖల పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరిశీలించారు. మంత్రి గత సెప్టెంబర్ 1న వచ్చిన అకాల వరదలకు పాలేరు లో సాగర్ కాలువకు గండ్లు పడటంతో యూటీ పూర్తిగా కూలిపోయింది. కాగా మంత్రి పొంగులేటి ఆదేశాల మేరకు అధికారులు పనులు వేగవంతం చేశారు. ఈ సందర్భంగా ఆకస్మాత్తుగా పనుల పరిశీలనకు వచ్చారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి పనులు జరుగుతున్న తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. పూర్తి వర్షాకాలం వచ్చేసరికి మొత్తం పనులు పూర్తి చేయాలని వచ్చే 15 నుండి 20 రోజుల్లో 24 గంటలు రెండు షిఫ్టు పని జరిగేలా చూడాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.అనంతరం పాలేరులో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.

# మాజీ సర్పంచ్ కొమ్మూరి గోపాలరావు మాతృమూర్తి మృతి ..

## మాజీ ఎంపీ నామ సంతాపం

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 23 (అక్షరంన్యూస్)**
ఎర్రపాలెం మండలం రామాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొమ్మూరి గోపాలరావు మాతృమూర్తి సుశీలమ్మ శుక్రవారం కన్నుమూశారు. ఈ వార్త తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. సుశీలమ్మ మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన ఆయన, గోపాలరావు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించారు.



# హైదరాబాద్‌లో కరోనా కలకలం.. కూకట్‌పల్లిలో ఓ డాక్టర్‌కు పాజిటివ్




**హైదరాబాద్ – (అక్షరంన్యూస్) ప్రతినిధి**
ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి మరోసారి కోరలు చాచింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా వేగంగా కేసులు పెరుగుతున్నాయి. తాజాగా తెలంగాణలో కొవిడ్ కలకలం రేపింది. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో కొవిడ్ కేసు నమోదయింది. కూకట్‌పల్లిలో ఓ డాక్టర్‌కు కొవిడ్ పాజిటివ్ అని తేలింది .. ఎల్లీ కరోనా టెర్రర్ మొదలయింది. ఈ మాయదారి వైరస్ రూపం మార్చుకుని మరోసారి పౌరులపై దండెత్తింది. తాజాగా తెలంగాణలో సైతం కోవిడ్ కలకలం చెలరేగింది. హైదరాబాద్‌లోకి కూకట్‌పల్లిలో ఓ డాక్టర్‌కు కరోనా సోకింది. దీంతో అప్రమత్తంగా ఉండాలని.. ప్రజలు మాస్కులు ధరించాలని వైద్యారోగ్య శాఖ సూచించింది.
ఏపీలోని విశాఖలో ఓ మహిళకు కరోనా పాజిటవ్‌గా నిర్ధారణైంది. ఆమె కాంటాక్ట్స్ వెరిఫై చేసిన అధికారులు.. ఎవరికి లక్షణాలు లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఆమె కుటుంబం ఉంటోన్న పరిసరాల్లో శానిటైజేషన్ చేశారు. పాజిటివ్ కేసు నమోదు కావడంతో ఏపీ ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. దేశంలో కొవిడ్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలను అప్రమత్తం చేయాలంటూ సిబ్బందికి సూచనలు జారీ చేసింది. సమూహాలుగా ఏర్పడే కార్యక్రమాలు చేయొద్దంటోంది ఆరోగ్యశాఖ. జ్వరం, దగ్గు, గొంతునొప్పి లక్షణాలు ఉంటే.. వెంటనే కొవిడ్ టెస్ట్ చేయించుకోవాలని చెబుతోంది. రైల్వేస్టేషన్, బస్టాండ్, ఎయిర్‌పోర్టుల్లో.. సోషల్ డిస్టెన్స్, మాస్క్ తప్పనిసరి అని హెచ్చరిస్తోంది. విదేశాల నుంచి వచ్చినవారు తప్పనిసరిగా కొవిడ్ టెస్ట్ చేయించుకోవాలని సూచిస్తోంది. అధికారులకు ప్రత్యేక సూచనలు చేసిన హెల్త్ డైరెక్టర్.. మాస్కులు, పీపీఈ కిట్లు, అందుబాటులో ఉంచాలని సూచించారు.

# కేరళ తరహాలో కౌలు రైతుల గుర్తింపు చట్టం చేయాలి ..

## తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 23/ వైరా (అక్షరంన్యూస్)**
బోనకల్:– తెలంగాణ రాష్ట్రం లో కేరళ తరహాలో కౌలు రైతుల గుర్తింపు చట్టం తీసుకురావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శుక్రవారం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామం లో గుడ్డూరు వెంకట నరసయ్య అధ్యక్షతన జరిగిన గ్రామ రైతు సదస్సులో రాంబాబు మాట్లాడుతూ 2011 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు లైసెన్స్ డు సాగు దారుల చట్టం తీసుకువచ్చింది అని 2014 నుంచి తెలంగాణ రాష్ట్రం లో ఆ చట్టం అమలు చేయకపోవడం వల్ల కౌలు రైతులు ప్రభుత్వం నుంచి, బ్యాంకులు నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం పొందడం లేదు అన్నారు, పంట అమ్మకం లో కూడా భూ యజమానులు పై ఆధారపడి విక్రయం చేస్తున్నారు అని అన్నారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూ యజమానులు తోపాటు కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తామని వాగ్దానం చేసి నేడు అమలు చేయడం లేదని అన్నారు, తెలంగాణ రాష్ట్రం లో నలభై శాతం కౌలు రైతులు సేద్యం లో ఉన్న సందర్భం లో కౌలు రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం చేయకుండా రైతులు సమస్యలు పరిష్కారం కావు అన్నారు,కేరళ తరహాలో గ్రామ పంచాయతీ లోనే భూ యజమానులు తో సంబంధం లేకుండా కౌలు రైతుల నమోదు చేసి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, గుర్తింపు కార్డులు ఆదరంగా కౌలు రైతులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని, బ్యాంకు రుణం మంజూరు చేయాలని అన్నారు.గ్రామ పంచాయతీ సచివాలయం ఆధ్వర్యంలో పంటల ఉత్పత్తులు కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు, తోపుడు బండ్లు పైన పండ్లు కూరగాయలు, ఆకుకూరలు , బజ్జి బోండా లు అమ్మే వారికి బ్యాంకులో ముద్రా రుణాలు ఇస్తున్నాయి గానీ , సంవత్సరం కాలం సాగు చేసి పంటలు పండించే కౌలు రైతులకు బ్యాంకు గడప తొక్కే అవకాశం లేని దుస్థితి కౌలు,పేద రైతులు ఎదుర్కొంటున్నారు అని రాంబాబు అన్నారు, కేంద్ర ప్రభుత్వం మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా కేరళ కౌలు రైతుల చట్టం ఆదర్శ గా ఉందని ప్రకటించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం కౌలు రైతుల సమస్యలు పరిష్కారం కోసం కేరళ తరహాలో కౌలు రైతుల గుర్తింపు చట్టం తీసుకురావాలని కోరారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి తుళ్ళూరు రమేష్, మహిళా రైతు జిల్లా కో కన్వీనర్ గుడ్డూరి ఉమా, మాజీ ఎంపిటిసి పత్తి



రాధాకృష్ణ, తూళ్లూరు వెంకటేశ్వరరావు, తాళ్లూరి వెంకటేశ్వరరావు ,మందా వెంకటేశ్వ రరావు, నల్లమోతు సురేష్, , గుడ్డూరి నాగేశ్వరరావు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు రైతు గ్రామ కమిటీ అధ్యక్షులు మందా వెంకటేశ్వరరావు, కార్యదర్శి తళ్ళూరు వెంకటేశ్వరరావు తోపాటు పది మంది సభ్యులను ఎన్నుకొన్నారు.



# ఖమ్మం టౌన్ సిపిఎం సీనియర్ నాయకుడు చిలకమర్రి పుల్లారావు మృతి...

నివాళులర్పించిన సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు.(వన్ టౌన్ ప్రాంతం సిపిఎం పార్టీకి తీరని లోటు...
సిపిఎం జిల్లా నాయకులు వై విక్రం, ఎర్ర శ్రీనివాస్, ఎంఏ జబ్బార్, రానున్న రోజుల్లో పుల్లారావు ఆశయాలను సాధిస్తాం..
సిపిఎం టౌన్ నాయకులు ఎస్.కె నాగులు మీరా, ఎస్ కే బేగం, కూరపాటి శ్రీనివాస్.

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 23 (అక్షరంన్యూస్)**
ఖమ్మం స్థానిక వన్ టౌన్ 25 డివిజన్ కుమ్మరి బజార్ ప్రాంతం సిపిఎం సీనియర్ నాయకులు చిలకమర్రి పుల్లారావు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు అనగా (శుక్రవారం )మధ్యాహ్నం రెండు గంటల సమయంలో తుది శ్వాస వీడడం జరిగింది. ఈ విషయం తెలిసిన వెంటనే సిపిఎం పార్టీ శ్రేణుల్లో అదేవిధంగా ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలకి ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురి కావడం జరిగినది. వారి కుటుంబ సభ్యులకు కూడా తీరని లోటుగా భావించడం జరిగినది. ఈ సంఘటన తెలిసిన వెంటనే సిపిఎం పార్టీ శ్రేణులు సందర్శించి నివాళులర్పించడం జరిగినది అదేవిధంగా ఉన్న కొద్ది సమయంలో ఆయన అనుభవాలు పార్టీకి చేసిన సేవలు అక్కడ ఉన్నటువంటి ప్రజలతో మమేకమై పాలుపంచుకోవడం జరిగినది. ఏదేవైనా పుల్లారావు మరణం తీరని లోటుగా భావించడం జరిగినది విద్యార్థి యువజన రంగంలో పార్టీ పిలుపులో భాగమై చురుకైన పాత్ర పోషించారని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కొని




ఆడారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వంజాగు లక్ష్మీనారాయణ, ఎంఏ ఖయ్యూం, 25 డివిజన్ శాఖ సిపిఎం ప్రధాన బాధ్యులు నాగిశెట్టి యాదగిరి ,సిపిఎం పార్టీ మహిళా సంఘం జిల్లా నాయకులు అజిత, ఫరీదా,గట్టు రమాదేవి, యువజన రంగం జిల్లా నాయకులు రావులపాటి నాగరాజు, సిపిఎం పార్టీ వన్ టౌన్ మండల కమిటీ సభ్యులు, దాసరి నాగేశ్వరావు, పుట్టా రవి, సత్తార్, చిన్న, రాము, భాస్కరు, కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న.. ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 23 (అక్షరంన్యూస్)**
పలు వివాహాలకు శుభకార్యాలకు ముహూర్తాలు బాగా ఉండటం వలన రాజకీయ నాయకులు కూడా తీరుబడి లేకుండా భగభగ మండే ఎండలను సైతం లెక్కచేయకుండా ఆహ్వానించిన వారి దగ్గరకు తప్పక వెళ్లవలసిన వస్తుంది.
ఈ క్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పలు శుభకార్యాలలో పాల్గొని అక్షింతలు వేసి చిరంజీవు లను ఆశీర్వదించారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన మోదుగు ఆనందరావు– రమణ ల కుమారుడు ప్రేమ్ కుమార్ – జ్యోతి( చింతకాని మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన సూరే పల్లి నరసింహారావు లక్ష్మి గార్ల పుత్రిక )ల వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. తదనంతరం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆంగోత్ బావ్ సింగ్ మల్లీశ్వరి ల కుమార్తెలు సాహితీ దీక్షిత ల కు చెవులు కుట్టించు వేడుక కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం ఖమ్మం 7వడివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ –నాగమణి ల మనవడు వేదాన్ష ( వెంకయ్య)కు జరిగిన అన్నప్రాసన వేడుకలో పాల్గొని, ఖమ్మం నగరం ఏడో డివిజన్ కు చెందిన చింతల ఉపేందర్ ఉమా ల పుత్రికలకు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొనిచిరంజీవులను ఆశీర్వదించారు. మరియు ఖమ్మం నగరానికి చెందిన పసుమర్తి రామచంద్రయ్య సతీమణి కోటిరత్నం దశదిన కార్యక్రమాలలో పాల్గొని వారి కుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తదనంతరం పిఎసిఎస్ కొండాయిగూడెం గ్రామంలో జరిగిన అధికారిక





కార్యక్రమాలకు కామేపల్లి పి ఎస్ ఎస్ అధ్యక్షులు టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం మరియు కొండాయిగూడెం పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు తో కలిసి హాజరైనారు.ఇంకా పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్,షేక్ ఫతే మహమ్మద్, గింజల నర్సిరెడ్డి బానోతు నరసింహ నాయక్, భూక్య నాగేంద్రబాబు, శీలం పుల్లయ్య పొదిలి,భూపతి మోదుగు రాము, వల్లపు నాగేశ్వరరావు, చిలకల నాగేశ్వరరావు, ధరావత్ లాలు దాసరి గురేష్, దారావత్ సురేష్ గుండ్ల వెంకన్న గుండ్ల చిరంజీవి, మంద రవి, కోటేశ్వరరావు, మోదుగు రమేష్, నీరుడు నరేష్ జక్కంపూడి ఉపేందర్, చల్ల మల్లయ్య, పాటి బండ్ల ప్రసాదు సత్తి వెంకన్న బండారు ప్రభాకర్, బాదావత్ నాగరాజు, బానోతులాకు భానోత్ చందు ,మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# బ్లాకౌట్ వివరాలను పాక్ ఇంటెలిజెన్స్ అధికారులకు చేరవేసిన జ్యోతి మల్హోత్ర..!



గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా ) కేసు దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఈ కేసు దర్యాప్తును అధికారులు ముమ్మరం చేశారు. జ్యోతి నుంచి కీలక సమాచారాన్ని రాబడుతున్నారు. ఇక ఈ దర్యాప్తులో పాక్ ఇంటెలిజెన్స్ అధికారులతో తనకు సంబంధాలున్నట్లు జ్యోతి అంగీకరించినట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత అధికారులను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో తాను నిత్యం టచ్‌లో ఉండేదాన్ని ఆమె దర్యాప్తు అధికారుల ముందు ఒప్పుకున్నట్లు సమాచారం. 2023లో వీసా కోసం పాక్ హైకమిషన్‌కు వెళ్లిన సమయంలో డానిష్‌తో తొలిసారి పరిచయం ఏర్పడినట్లు వెల్లడించింది. ఇక మన దేశంలోని కీలక ప్రాంతాల గురించి పాక్ ఏజెంట్లకు జ్యోతి సమాచారం ఇచ్చినట్లు అధికారులు ఇప్పటికే గుర్తించిన విషయం తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా పాక్‌కు కీలక సమాచారాన్ని చేరవేసినట్లు తాజాగా తేలింది. సరిహద్దు గ్రామాలపై పాక్ దాడుల నేపథ్యంలో అక్కడ భారత ప్రభుత్వం బ్లాకౌట్‌ను ) నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ బ్లాకౌట్ సమాచారాన్ని కూడా డానిష్‌కు చేరవేసినట్లు సమాచారం. దర్యాప్తు బృందం ఆమె నివాసంలో సోదాలు నిర్వహించి, మూడు సెల్‌ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఆమెకు చెందిన బ్యాంక్ ఖాతాల లావాదేవీలను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. ఇక నేటితో ఆమె పోలీసు కస్టడీ ముగియనుంది. కోడ్ భాషలో వాట్సాప్ చాట్స్.. పాకిస్థానీ ఏజెంట్లతో ఆమె క్రమం తప్పకుండా సంప్రదింపులు జరిపిందని, వాటిని రహస్యంగా ఉంచేందుకు పలు ఎన్‌క్రిప్ట్ చేసిన ప్లాట్‌ఫారమ్‌లను వినియోగించినట్లు విచారణలో తేలింది. స్నాప్‌చాట్, టెలిగ్రామ్, వాట్సాప్‌లో కోడ్ ల్యాంగ్వేజ్‌లో మాట్లాడుకున్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. అలీ హసన్ అనే ఐఎస్ఐ హ్యాండ్లర్, జ్యోతి మధ్య జరిగిన వాట్సాప్ చాట్లు వెలుగుచూసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. భారతదేశ అండర్‌కవర్ ఆపరేషన్లకు సంబంధించి సంకేత భాషలో వారి మధ్య సాగిన సంభాషణలు దర్యాప్తు బృందానికి లభించాయి.

# నేషనల్ హెరాల్డ్ కేసు..

## సోనియా, రాహుల్‌పై ఈడీ సంచలన ఆరోపణలు

న్యూఢిల్లీ- (అక్షరంన్యూస్)

నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ)పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సంచలన ఆరోపణలు చేసింది. నేషనల్ హెరాల్డ్ ఆస్తుల ద్వారా వారు రూ.142 కోట్లు లబ్ధి పొందారని ఆరోపించింది. ఈ మేరకు బుధవారం ఢిల్లీ ప్రత్యేక కోర్టులో ఈడీ తన వాదనలు వినిపించింది. ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు వాదనలు వినిపించారు. నవంబర్ 2023లో నేషనల్ హెరాల్డ్‌తో ముడిపడి ఉన్న రూ.751.9 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసే వరకూ ఆ నేరం ద్వారా వచ్చిన ఆదాయాన్ని సోనియా, రాహుల్ అనుభవించారని కోర్టుకు తెలిపారు. నేషనల్ హెరాల్డ్ పేపర్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీని ఈడీ గతంలో విచారించింది. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను నడిపారన్న ఫిర్యాదు మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేపట్టాయి. అయితే, సీబీఐ విచారణ అర్థాంతరంగానే నిలిచిపోగా.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతూ వస్తున్నది. ఇటీవల ఈ కేసులో 2023, నవంబర్‌లో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌కి చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించి.. నోటీసులు జారీ చేసింది. ఈడీ ఇప్పటి వరకు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్, యంగ్ ఇండియాకు చెందిన దాదాపు రూ.751.9కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకుంది. ఆయా ఆస్తుల్లో అద్దెకు ఉంటున్న వారు తమకే ఆ మొత్తాన్ని చెల్లించాలని సూచించింది. అక్రమ చలామణి నిరోధక చట్టంలోని సెక్షన్ (8) నిబంధన 5(1) ప్రకారం జప్తు చేసిన ఆస్తులను స్వాధీనం చేసుకునే ప్రక్రియ చేపట్టినట్లు చెప్పింది. నేషనల్ హెరాల్డ్ వార్తాపత్రికను 1938లో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ స్థాపించారు. దీన్ని అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ అంటే ఏజేఎల్ ప్రచురించింది. 2008లో ఆర్థిక సంక్షోభం తర్వాత ఈ వార్తాపత్రిక మూసివేశారు. అయితే, ఇక్కడే ఈ వివాదం ప్రారంభమైంది. దీని తర్వాత 2010లో, యంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (%×ూ%) అనే కంపెనీ ఏర్పడింది.



దీంట్లో దీనిలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ 38-38శాతం వాటాను కలిగిఉన్నారు. ఈ కేసులో బీజేపీ నేత సుబ్రహ్మణ్యస్వామి 2012లో వైఐఎల్ రూ.2వేలకోట్లకుపైగా విలువైన ఏజేఎల్ ఆస్తులను కేవలం రూ.50లక్షలకు కొనుగోలు చేసిందని.. ఇది మోసమని ఆరోపించారు. ఇక ఈడీ చార్జిషీట్‌పై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మరికొందరు నేతలపై చార్జిషీట్ దాఖలు చేయడం అనేది ప్రధానమంత్రి, హోంమంత్రి ప్రతీకార రాజకీయాలకు పాల్పడడం, బెదిరింపులకు ప్రత్నించడమే తప్ప మరొకటి కాదన్నారు. భారత జాతీయ కాంగ్రెస్.. దాని నాయకత్వం మౌనంగా ఉండదు.. సత్యమేవ జయతే! అంటూ ట్వీట్ చేశారు.

# పాలన చేతగాక కమిషన్లు, నోటీసుల పేరుతో కుట్రలు..

## కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ విమర్శ

హైదరాబాద్: (అక్షరంన్యూస్)

కాంగ్రెస్ చెప్పుకున్న ప్రజాపాలన కాస్త పర్సంటేజీల పాలనగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తమ అవినీతి కమీషన్ల నుంచి దృష్టి మరల్చేందుకే కమిషన్ నోటీసుల డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. 17 నెలలుగా పాలన చేతకాక, ఇచ్చిన దొంగ హామీలను ఎలా అమలు చేయాలో తెలియక, తమ కమీషన్ల అవినీతి నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే కాళేశ్వరం కమిషన్‌తో కేసీఆర్‌కు నోటీసులు ఇప్పించారని కేటీఆర్ అన్నారు. ఓ వివాహ వేడుకలో పాల్గొనేందుకు నల్గొండకు వెళ్లిన కేటీఆర్.. అక్కడ మీడియాతో మాట్లాడారు. ఈ ప్రభుత్వంలో 20 నుంచి 30 శాతం కమీషన్లు, పర్సంటేజీలు ఇవ్వకపోతే ఏ పని జరగదని కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలే బహిరంగంగా చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. ఉప ముఖ్యమంత్రి చాంబర్ ముందు కాంట్రాక్టర్లు ధర్నా చేసిన ఘటన కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి పరాకాష్ట అని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలోనే పాలన చేతగాక ప్రజలకు ఇచ్చిన అడ్డగోలు హామీలను నెరవేర్చే దమ్ము లేక కాంగ్రెస్ ప్రభుత్వం చతికిలపడిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఒక విఫల ప్రయోగంగా చూపించే బీజేపీ, కాంగ్రెస్ కుట్రలో భాగంగానే కేసీఆర్‌కు నోటీసులు వచ్చాయని మండిపడ్డారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా అవన్నీ దూదిపింజల్లా తేలిపోతాయని స్పష్టం చేశారు. దేశంలోని న్యాయవ్యవస్థ మీద తమకు అపార గౌరవం ఉందని.. ముమ్మాటికీ ధర్మమే గెలుస్తుందని వ్యాఖ్యానించారు. తెలంగాణకు మేలు చేసిన వారిని దేవుడు కాపాడుతాడన్న నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కమీషన్ల కోసం కక్కుర్తి పడటంతో వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందని కేటీఆర్ ఆరోపించారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే ఇప్పటివరకు ఆ నిర్మాణ సంస్థ మీద చర్యలు తీసుకోలేదని.. కనీసం విచారణ కూడా జరపలేదన్నారు. వట్టెం పంప్ హౌస్ మునగడం, పెద్దవాగు ప్రాజెక్టు రెండుసార్లు కొట్టుకుపోవడం మీద కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరపలేదని చెప్పారు. బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం వెనుక ఉన్న మతలబు ఏంటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి 3 నెలలు గడుస్తుంటే అందులో నుంచి శవాలను తీసే సోయి ఈ ప్రభుత్వానికి లేదని మండిపడ్డారు. అసలు ఆ టన్నెల్ ఎందుకు కూలిందో చెప్పే తెలివి ముఖ్యమంత్రికి, మంత్రులకు లేదని అన్నారు. సమర్థవంతమైన ప్రభుత్వం ఉంటే ఈ మూడు నెలల కాలంలో మంగళ గ్రహం నుంచి కూడా మనుషులను తిరిగి తెచ్చేదని చెప్పారు. కానీ ఈ చేత కానీ ప్రభుత్వానికి టన్నెల్ నుంచి చనిపోయిన వారి శవాలు తెచ్చే శక్తి లేదని విమర్శించారు. కమిటీల పేరుతో, విచారణల పేరుతో కాలయాపన చేస్తూ ఆరు గ్యారంటీల అమలును పక్కనపెడదామనుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రయత్నాలను చూస్తూ ఊరుకోమని కేటీఆర్ హెచ్చరించారు. నెలకు 2,500 రూపాయలు ఎప్పుడు



ఇస్తావని అడుగుతున్న కోటి 68లక్షల మంది ఆడబిడ్డల తరఫున, తులం బంగారం ఏది అని అడుగుతున్న ఆడపిల్లల తల్లిదండ్రుల తరపున, నెలకు 4000 రూపాయల పెన్షన్ ఎప్పుడిస్తావని అడుగుతున్న పెద్దమనుషుల తరపున ప్రభుత్వంతో బీఆర్ఎస్ కొట్లాడుతుందని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో చెప్పిన ప్రతి హామీని అమలుచేసేదాకా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. హామీలు అమలుచేయకుండా డిసెప్షన్, డిస్ట్రక్షన్, డిస్ట్రాక్షన్ అనే చిల్లరమల్లర ప్రయత్నాలు చేస్తే తెలంగాణ ప్రజలు తిరగబడే రోజు వస్తుందని కేటీఆర్ హెచ్చరించారు.

# దివాలా అయ్యింది తెలంగాణ ఆర్థిక వ్యవస్థ కాదు..

## రేవంత్ రెడ్డి ఆలోచనలు.. హరీశ్‌రావు సెటైర్లు




హైదరాబాద్: (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్రం ఆర్థిక రంగంలో అసాధారణ విజయం సాధించిందని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. 2015లో తలసరి జీఎస్‌వీఏ (పర్ క్యాపిటా గ్రాస్ స్టేట్ వాల్యూ యాడెడ్)లో 9వ స్థానంలో ఉన్న తెలంగాణ, 2024 నాటికి దేశంలోనే అగ్రస్థానానికి చేరిందని ఐసీఆర్ఏ 'స్టేట్ ఎకనామిక్ ట్రెండ్స్ %-% మే 2025' నివేదిక వెల్లడించిందని తెలిపారు. తలసరి ఆదాయం ?1.25 లక్షల నుంచి ?3.5 లక్షలకు రెట్టింపు కాగా, 6.8% సీఏజీఆర్‌తో ఈ పురోగతి సాధ్యమైందని అన్నారు.

ఈ విజయం వెనుక కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులు, వ్యవసాయ విధానాలు, బలమైన పారిశ్రామిక వృద్ధి ఉన్నాయని హరీశ్‌రావు తెలిపారు. ఇది సమర్థవంతమైన పాలన, ధీటైన ఆర్థిక వ్యూహాలతో తెలంగాణను దేశంలో అభివృద్ధి చిహ్నంగా నిలిపిన సాక్ష్యమని అన్నారు.. అయినప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని "దివాలా" రాష్ట్రంగా చిత్రీకరిస్తూ వస్తున్నారని మండిపడ్డారు. వాస్తవంగా దివాలా అయింది ఆర్థిక వ్యవస్థ కాదు, ఆయన ఆలోచనలే అని సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. ఈ నిరూపిత విజయాలను విస్మరించి, బీఆర్ఎస్ వేసిన బలమైన పునాదిని కొనసాగించకపోవడం అంటే ప్రజలను తప్పుదారి పట్టించడమే కాదు, తెలంగాణ ప్రగతిని అవమానించడమే అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలన సాధించిన ఈ ఆర్థిక విజయం దేశానికి స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు.

# కన్నడ మాట్లాడనందుకు ఎస్‌బీఐ మేనేజర్ వైఖరిని ఖండించిన కర్నాటక సీఎం సిద్ధరామయ్య

బెంగుళూరు : కర్నాటకలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన ఓ మేనేజర్ .. కన్నడ భాషలో






మాట్లాడేందుకు నిరాకరించింది. కస్టమర్‌తో హిందీ తప్ప మరో భాషలో మాట్లాడబోనని తేల్చి చెప్పింది. బ్యాంక్ మేనేజర్, కస్టమర్ మధ్య జరిగిన వాగ్వాదానికి చెందిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర సీఎం సిద్దరామయ్య తన ఎక్స్ అకౌంట్‌లో స్పందించారు. కన్నడ భాష మాట్లాడలేకపోయిన ఆ బ్యాంక్ మేనేజర్‌ను బదిలీ చేసినట్లు సీఎం సిద్దరామయ్య తెలిపారు. సూర్యనగర్ బ్రాంచీకి చెందిన బ్యాంక్ మేనేజర్ ప్రవర్తన సరిగా లేదన్నారు. తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన చెప్పారు. స్థానిక భాషను గౌరవించడం అంటే ప్రజల్ని గౌరవించినట్లే అని పేర్కొన్నారు. ఆమెను ట్రాన్స్‌ఫర్ చేస్తూ ఎస్బీఐ వెంటనే తీసుకున్న నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. ఈ సమస్య ఇంతటితో ముగిసినట్లుగా భావించాలన్నారు.

బ్యాంకుల్లో పనిచేసే ఉద్యోగులు అందరూ కన్నడ భాషలో మాట్లాడాలన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగరాదు అని తెలిపారు. కస్టమర్లతో బ్యాంకు ఉద్యోగులు మర్యాదగా ప్రవర్తించాలని, స్థానిక భాష మాట్లాడే ప్రయత్నం చేయాలన్నారు. బ్యాంకు సిబ్బందికి సంస్కృతి, భాషా సంబంధిత అంశాల్లో శిక్షణ ఇప్పించాలని కేంద్ర ఆర్థిక మంత్రిని సీఎం సిద్దరామయ్య కోరారు. ఓ మహిళా బ్యాంక్ మేనేజర్ .. కస్టమర్ ఎంత కోరినా .. కన్నడ భాషలో మాట్లాడేందుకు నిరాకరించారు. ఇది కర్నాటక అని ఆ కస్టమర్ పేర్కొన్నా.. నువ్వేమీ నాకు ఉద్యోగం ఇవ్వలేదని ఆ ఆఫీసర్ జవాబు ఇచ్చారు. ఇది కర్నాటక అని మరోసారి అనగా, ఇది ఇండియా అని ఆమె అన్నారు. నీ కోసం కన్నడ మాట్లాడను అని ఆమె అన్నారు. హిందీ మాత్రమే మాట్లాడతానని చెప్పారు. ఎస్బీఐ బ్రాంచీకి గుణపాఠం నేర్పాలని కస్టమర్ అరుస్తున్నట్లు వీడియోలో ఉన్నది. ఆ వీడియో వైరల్ కావడంతో అధికారులు చర్యలు తీసుకున్నారు.

# జాతీయ విద్యావిధానం.. మోదీ ప్రభుత్వంపై కోర్టుకెక్కిన తమిళనాడు ప్రభుత్వం





న్యూఢిల్లీ- (అక్షరంన్యూస్)

జాతీయ విద్యావిధానం అమలు విషయంలో కేంద్రం, తమిళనాడు ప్రభుత్వం మధ్య గత కొంతకాలంగా ఓ యుద్ధమే జరుగుతోంది. కేంద్రం ప్రతిపాదించిన త్రిభాషా సూత్రాన్ని స్టాలిన్ ప్రభుత్వం ముందు నుంచీ వ్యతిరేకిస్తూ వస్తోంది. ఈ సూత్రం ప్రకారం, విద్యార్థులు ఇంగ్లిష్ మరియు ప్రాంతీయ భాషతో పాటు మూడో భాషను కూడా నేర్చుకోవాల్సి ఉంటుంది. అయితే, జాతీయ విద్యావిధానం ముసుగులో కేంద్రం తమపై హిందీ భాషను బలవంతంగా రుద్దుతోందని తమిళనాడు ప్రభుత్వం మండిపడుతోంది. ఈ అంశంలో స్టాలిన్ ప్రభుత్వం తాజాగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు )ను ఆశ్రయించింది. జాతీయ విద్యా విధానం అమలు చేయడం లేదన్న కారణంతో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తమ రాష్ట్రానికి రావాల్సిన రూ.2,151 కోట్ల నిధులను నిలిపివేసిందని కోర్టుకు తెలిపింది. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేసింది. పాఠశాల విద్య కోసం ఉద్దేశించిన సమగ్ర శిక్ష పథకం అవసరాలకు అనుగుణంగా తమిళనాడు ఉందని గతేడాది ఫిబ్రవరి 16న జరిగిన ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు సమావేశంలో కేంద్రం సంతృప్తి వ్యక్తం చేసిన విషయాన్ని తమిళనాడు ప్రభుత్వం తన పిటిషన్‌లో ప్రస్తావించింది. ఆ తర్వాత ఈ పథకం కింద ఖర్చు కోసం రూ.3,585.99 కోట్ల నిధుల కేటాయింపు జరిగిందని పేర్కొంది. ఇందులో 60:40 నిష్పత్తి ప్రకారం, కేంద్రం వాటా రూ.2,151 కోట్లు అని తెలిపింది. ఈ నిధులు గత ఏడాది ఏప్రిల్ 1 నుంచే రాష్ట్రానికి చెల్లించాల్సి ఉందని తెలిపింది. అయితే, జాతీయ విద్యా విధానం అమలు చేయడం లేదన్న కారణంతో ఆ నిధులను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసిందని పిటిషన్‌లో వివరించింది.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ సర్కారు ధ్యేయం




**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

జనగామజిల్లా/ రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)మే 23: పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ సర్కారు ధ్యేయమని, నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు అను నిత్యం కృషి చేస్తున్నానని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై చెక్కులను పంపిణీ చేశారు. మండలంలో 42 మంది కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు 42 లక్షల 4 వేల 872 రూపాయల విలువగల చెక్కులను 13 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 9 లక్షల 36 వేల 500 రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ.8 లక్షల కోట్ల అప్పులు ఉన్నప్పటికి, వాటికి వడ్డీలా చెల్లిస్తునే పేద ప్రజల సంక్షేమాన్ని ఆపకుండా సిఎం రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని, ఆదాయనికి మించి ఖర్చులు ఉండడ వల్ల ప్రజలకిచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నేరవేరుస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత కల్పిం చడం, పేద వర్గాల ఆకలిని గుర్తించి వారి కడుపు నిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో తెల్ల రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో భూ సేకరణ స్పె డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, తహసీల్దార్ మోహ్మిన్ ముజ్జబ, లింగాల జగదీస్ చందర్ రెడ్డి, బొల్లం అజయ్ మణికంఠ, కోళ్ల రవి, ఎండి. బాషమియా, లింగాజీ, మేకల నరేందర్, గాదె మహేందర్ రెడ్డి. యువరాజ్,మంద రమేష్, లోనే శ్రావణ్ కుమార్, మల్కపురం లక్కయ్య, పర్ష సిద్దేశ్, మల్లేశం, ఇబ్రహీం పాష తదితరులు పాల్గొన్నారు

## నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా ఆర్డర్..




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 23 (అక్షరంన్యూస్)

నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాదరావు సందర్శించారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఆయన స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, విచారణలో వున్న కేసులు, చార్జిషీట్, 5 అమలు, హెచ్ ఆర్ ఎం ఎస్ , సీసిటివి, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. .స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు, పోలీస్ స్టేషన్ అవరణలో వున్న కేసులకు సంబంధించిన వాహనాలు పరిశీలించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సరిహద్దుల నుండి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు.

## ఓదెల తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్డీఓ గంగయ్య



ఓదెల/ పెద్దపల్లి మే23(అక్షరం న్యూస్)

ఓదెల మండల తాసిల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య సందర్శించి ఆర్ ఐ దగ్గర ఉన్న వ్యవసాయ భూముల రికార్డులను పరిశీలించారు భూముల సర్వేలు సరిగా జరుగుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు . అలాగే నూతనంగా నిర్మాణం అవుతున్న తాసిల్దార్ భవన సముదాయాన్ని పరిశీలించారు వీరి వెంట నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన తాసిల్దార్ ధీరజ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేష్, జూనియర్ అసిస్టెంట్ అనిల్, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కరెంట్ షాక్‌తో కొమ్మిగిరి బలరాం వ్యక్తి మృతి ..




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 23 /తల్లాడ (అక్షరంన్యూస్ )

తల్లాడ : కరెంట్ షాక్ గురై వ్యక్తి చనిపోయాడు. ఈ ఘటన శుక్రవారం తల్లాడ మండలంలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన కొమ్మిగిరి బలరాం(45) శుక్రవారం ఉదయం సమీపంలో ఉన్న చికెన్ షాప్ వెనుక మలవిసర్జన చేసేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో చికెన్ షాప్ నిర్వాహకులు మిషన్ లకు అమర్చిన ఎర్త్ వైర్ కు ప్రమాదవశాత్తు బలరాం తాకడంతో కరెంట్ షాక్ గురై అక్కడికక్కడే చనిపోయాడు. సుమారు 10 గంటల సమయంలో నిర్వాహకులు షాప్ ఓపెన్ చేసి క్లీన్ చేసే సమయంలో విగతజీవిగా పడి ఉన్న అతన్ని చూసి గ్రామస్తులకు సమాచారం అందించారు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం కై మధిర గవర్నమెంట్ హాస్పటల్ కు తరలించారు. భార్య సుశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ జెవియర్ తెలిపారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించడమే లక్ష్యం..




- ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి
- ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 23 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి/వేంసూరు: అర్హులైన పేద వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి శుక్రవారం సత్తుపల్లి లోని రాణి ఫంక్షన్ హాల్ లో, వేంసూరు లోని ఉన్నత పాఠశాలలో ఆవరణలో.. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. సత్తుపల్లి పట్టణం లో 369 మందికి మరియు సత్తుపల్లి మండలం లోని అన్ని



గ్రామాల వారీగా మొత్తం 581 మందికి, వేంసూరు మండలంలో 618 మందికి పేద కుటుంబ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ..గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను పట్టించుకోలేదని అన్నారు. పదేళ్ళ పదవీకాలం లో కాలయాపన చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వచ్చాక.. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపును పేదలు ఒక పండుగలా చేసుకోగలుగుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో పలువురు అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ స్కూల్స్ పై తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలి..

- డిఈవో సామినేని సత్యనారాయణ
- టీచర్స్‌కు పలు సూచనలు చేస్తున్న డిఈవో సామినేని సత్యనారాయణ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 23 /తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ : జూన్ 6 నుండి బడిబాట కార్యక్రమం ప్రారంభం కానున్న సందర్భంగా టీచర్స్ గవర్నమెంట్ స్కూల్స్ పై స్టూడెంట్స్ తల్లిదండ్రులకు నమ్మకం కలిగేలా అవగాహన కల్పించాలని ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ సూచించారు. శుక్రవారం తల్లాడ జడ్పీహెచ్ఎస్ స్కూల్లో జరుగుతున్న టీచర్స్ 5 డేస్ ఇన్ సర్వీస్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం ఎన్ రోల్మెంట్ సంవత్సరంగా ప్రకటించిందని చెప్పారు. బడిబాటలో గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు,



ఉద్యోగులు, ప్రజలను భాగస్వామ్యం చేసి స్కూళ్లలో స్టూడెంట్స్ సంఖ్య పెంచే విధంగా కృషి చేయాలని అన్నారు.

ఈ సందర్భంగా టీచర్స్ కు పలు సూచనలు చేశారు. ప్రజా ప్రతినిధులు, ప్రజల సహకారంతో బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంఈఓ దామోదర ప్రసాద్, ఎం ఎస్ ఓ నరసింహారావు, టీచర్స్, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## పసుపులేటి వారి వివాహ వేడుకలో పాల్గొన్న టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 23 (అక్షరంన్యూస్)
సత్తుపల్లి: పట్టణంలోని విశ్వశాంతి పాఠశాల అధినేత అయినటువంటి పసుపులేటి నాగేశ్వరరావు, ఉమామహేశ్వరి దంపతుల కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని వధువును టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## మైసూర్ పాక్‌లో ..పాక్ మాయం !

- ఇక స్వీట్లల్లో పాక్ స్థానంలో శ్రీ చేరిక
- మైసూర్ శ్రీగా స్వీటుకు నామకరణం

జయపుర,మే 23((అక్షరంన్యూస్)
మైసూర్పాక్‌లో పాక్ మాయమయ్యింది. దాని స్థానంలో శ్రీ వచ్చిచేరింది. ఇప్పుడు మైసేర్ పాక్ స్వీటుకాస్తా మైసూర్ శ్రీ గా మారింది. వినడానికి ఆశ్యర్యంగా ఉన్నా..ముమ్మాటికీ నిజం. పాక్ అనే శబ్దం లేకుండా స్వీట్ల పేర్లన్నీ మారాయి. చివరన అన్నింటికీ శ్రీ చేరింది. పహల్గాం ఉగ్ర దాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాకిస్థాన్‌పై యావత్ భారతీయులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న ఆ దేశాన్ని అంతర్జాతీయ సమాజంలో ఏకాకిని చేయాలన్న డిమాండ్లు వినిపించాయి. ఇదే సమయంలో నెట్టింట మరో చర్చ మొదలైంది. మైసూర్‌పాక్ పేరును మార్చాలని కొందరు సోషల్‌మీడియాలో ప్రతిపాదనలు చేశారు. కొందరైతే మరో అడుగు ముందుకేసి దీనిపై మీమ్స్ కూడా చేశారు. ఈ డిమాండ్ ఓ వ్యాపారికి బాగా నచ్చేసింది. అందుకే తమ దుకాణంలో విక్రయించే స్వీట్లలో 'పాక్' పదాన్ని తీసేసి కొత్త పేర్లు పెట్టారు. మైసూర్ పాక్ ను 'మైసూర్ శ్రీ'గా మార్చేశారు.

రాజస్థాన్‌లోని జైపూర్‌లో గల ప్రముఖ 'త్యోహార్ స్వీట్స్' యజమాని ఈమేరకు తమ దుకాణంలో మార్పులు చేశారు. మైసూర్ పాక్‌తో పాటు–.. మోతీ పాక్, ఆమ్ పాక్, గోండ్ పాక్ పేర్లను మార్చి.. మైసూర్ శ్రీ, మోతీ శ్రీ, ఆమ్ శ్రీ, గోండ్ శ్రీ అని కొత్త పేర్లు పెట్టారు. స్వర్ణ భాషం పాక్, చాందీ భాషమ్ పాక్‌ను కూడా స్వర్ణ శ్రీ, చాందీ శ్రీగా మార్చేశారు. దీనిపై ఆ దుకాణం యజమాని మాట్లాడుతూ.. దేశభక్తి అనేది కేవలం సరిహద్దుల్లో ఉంటే సరిపోదు. ప్రతి పౌరుడికి దేశంపై ప్రేమ ఉండాలి. అందుకే మేం ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.వాస్తవానికి 'పాక్' అనే పదం పాకం నుంచి వచ్చింది. కొన్ని భాషల్లో చక్కర లేదా బెల్లంతో చేసే పదార్థాన్ని కూడా పాకం అని పిలుస్తాం. ఇక్కడ ఈ పదానికి పాకిస్థాన్‌తో సంబంధం లేకపోయి నప్పటికీ.. దాన్ని పలికే శబ్దం ఆ దేశాన్ని గుర్తుచేసేలా ఉండటంతోనే పేరు మార్చినట్లు తెలిపారు. 'శ్రీ' అనే పదం శుభానికి సూచికగా పెట్టినట్లు పేర్కొన్నారు. మొత్తానికి ఉత్తరాది మైసూర్ శ్రీ ఇప్పుడు ఫేమస్సానుంది.

## మోరంపూడి వారి వివాహ వేడుకలో పాల్గొన్న టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 23 (అక్షరంన్యూస్)
వేంసూర్: మండలంలోని లింగపాలెం గ్రామానికి చెందిన మోరంపూడి రవీంద్ర, మనీ దంపతుల కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను అక్షింతలు వేసి టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ కృష్ణనగర్‌లో రోడ్ల నిర్మాణానికి రెండు కోట్లు మంజూరు




జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రామగుండం నగర పాలక సంస్థ నాలుగవ డివిజన్ కృష్ణానగర్ లో సి సి రోడ్లు నిర్మించడానికి రూ 2.00 కోట్లు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నాలుగవ డివిజన్ లో పాత రోడ్లు శిథిలం కావడం , కొత్త కాలనీలు అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం సి సి రోడ్లు నిర్మించాలని స్థానిక శాసన సభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి , జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు అంచనాలు తయారు చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించగా రామగుండం నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు రూ. 2.00 కోట్ల తో పనులు చేపట్టడానికి అంచనా లు తయారు చేసి సమర్పించారు. ఈ అంచనాలకు జిల్లా కలెక్టర్ ఆమోదం తెలుపడంతో పాటు రూ 2.00 కోట్లు మంజూరు చేస్తూ వెంటనే పనులు చేపట్టడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా రామగుండం నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు . సాధ్యమైనంత త్వరగా టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణశ్రీ ని తెలిపారు.

## చీటింగ్ కేసులో ట్యాపింగ్ శ్రవణ్ రావు

### కస్టీ విచారణకు తీసుకున్న పోలీసులు

హైదరాబాద్,మే 23(అక్షరం న్యూస్) చీటింగ్ కేసులో శ్రవణ్ రావును పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. అఖండ సంస్థను మోసం చేసిన వ్యవహారంపై సీసీఎస్ పోలీసులు ఆరా తీస్తున్నారు. రూ.6.58 కోట్లపై ప్రశ్నించడంతో పాటు బ్యాంకు లావాదేవీలను పరిశీలిస్తున్నారు. చీటింగ్ కేసులో శ్రవణ్ రావును నాంపల్లి కోర్టు ఒక్కరోజు పాటు– కస్టడీకి అనుమతించిన విషయం తెలిసిందే. దీంతో చంచల్ గూడ జైలులో రిమాండ్‌లో ఉన్న శ్రవణ్ రావును శుక్రవారం సీసీఎస్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్రవణ్ రావుపై చీటింగ్ కేసు నమోదు అయ్యింది. అఖండ సంస్థకు కోట్లలో నష్టం కలిగించడంతో పాటు మోసానికి పాల్పడ్డారంటూ బాధితులు సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎకోర్ ఇండస్ట్రీ నుంచి ముడి ఇనుమును కొనుగోలు చేస్తే టన్నుకు భారీగా లాభం ఉంటుందంటూ అఖండ ఎంటర్ ప్రైసెస్ సంస్థ నుంచి రూ. రూ.6.58 కోట్లు– తీసుకుని మోసానికి పాల్పడ్డాడు శ్రవణ్ రావు. అయితే డబ్బులు తీసుకున్నాక కట్టకుండా అమెరికాకు పారిపోయాడంటూ అఖండ సంస్థ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో శ్రవణ్‌రావుపై పోలీసులు కేసు నమోదు చేసి ఈనెల 13న అరెస్ట్ చేశారు. ఆపై జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 23: మండలంలోని నిడిగొండ గ్రామానికి చెందిన భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం నాయకుడు కొమ్మగళ్ల కృష్ణ ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య శుక్రవారం పరామర్శించి, కృష్ణ చిత్రపటం వద్ద నివాళులర్పించి ఆర్థిక సాయం అందజేశారు. అలాగే మండలంలోని వెల్ది గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న నూనెముంతల యాదగిరి దేహానికి హలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి వైకుమార్ గౌడ్, జనగామ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, పెండ్లి మల్లా రెడ్డి, గూడ కిరణ్ కుమార్, కావటి రాజయ్య, సత్తయ్య, హరీష్, బొంగు అయిలయ్య, రాసమల్ల కొమరయ్య యాదగిరి, తిరుమల్ రెడ్డి, చందు, మహేందర్ బాల్నే పరుశరాములు, నాగరాజు, అంజనేయులు, ఎడ్ల బాలరాజు, పెదగోని రాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మీసేవ నిర్వాహకులు



ఓదెల/ పెద్దపల్లి మే 23 (అక్షరం న్యూస్)
ఓదెల మండలంలోని తహసీల్దార్ కార్యాలయం లో నూతనముగా తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన కె ధీరజ్ కుమార్ ను ఓదెల మండల మీసేవ నిర్వాహకులు మర్యాదపూర్వకముగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మీసేవ నిర్వాహకులకు తహసీల్దార్ ధీరజ్ కుమార్ పలు సూచనలు చేశారు.పారదర్శకంగా నాణ్యమైన సేవలందించి వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని ప్రతి దరఖాస్తు సకాలంలో తహసీల్దార్ కార్యాలయములో అందించాలని ,రైతుల భూముల సమస్యల పై దరఖాస్తు చేయు సందర్భములో సందేహాలు ఉంటే నేరుగా సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి రాజ్ కుమార్,మీసేవ నిర్వాహకులు శ్రీనాథ్, అజయ్,ఆసిఫ్,గౌరీ శంకర్ ,అవినాష్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపా అనిల్ చౌదరి





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 23/ తల్లాడ (అక్షరంన్యూస్ )
తల్లాడ మండలం. నూతనకల్లు గ్రామానికి విలసాగరపు అనిల్ జయశ్రీ లో వివాహ మహోత్సవానికి వేడుకల్లో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపా అనిల్ చౌదరి పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు. వీరబాబు ముదిరాజ్, వరి కోళ్ల వంశీ, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, పొరల రాంబాబు, పొరల నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.







## పెద్దమ్మ తల్లి కి టిజీ ఐడిసి చైర్మన్ మువ్వా ప్రత్యేక పూజలు..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 23 (అక్షరంన్యూస్)
సత్తుపల్లి: గుడిపాడు రోడ్ నందు ఉన్న పెద్దమ్మ తల్లి జాతర సందర్భంగా పూజా కార్యక్రమం లో టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలు ఆయనకు అందజేశారు.
ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## రూ.200 కోట్లు విలువ చేసే స్థలం కబ్జా

జూబ్లీహిల్స్‌లో కూల్చేసి స్వాధీనం చేసుకున్న హైడ్రా
హైదరాబాద్,మే 23 (అక్షరంన్యూస్) జూబ్లీహిల్స్‌లో దాదాపు రూ.200 కోట్లు విలువ చేసే రెండెకరాల పార్క్ స్థలాన్ని ఆక్రమణదారుల చెర నుంచి హైడ్రా విడిపించింది. ప్రభుత్వ స్థలాలన్ని కబ్జాచేయడమే గాకుండా తనదే స్థలం అంటూ సుప్రీం దాకా వెళ్లగా కోర్టు దానిని తిరస్కరించింది.దీంతో హైడ్రా రంగప్రవేశం చేసి స్థలంలో ఉన్న కట్టడాలను కూల్చేసి దానిని కాపాడింది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 41 పెద్దమ్మగుడి సమీపంలో నాలాతో పాటు పార్క్ రహదారిని ఆక్రమించి నిర్మించిన భవనాలను హైడ్రా సిబ్బంది శుక్రవారం నేలమట్టం చేసింది. ఇంటిని అద్దెకు తీసుకొని ఆ ఇంటి యజమానికి తెలియకుండా చుట్టూ ఉన్న ప్రభుత్వ, ప్రజావసరాల కోసం ఉద్దేశించిన స్థలాలను ఆక్రమించిన కబ్జాదారుడు.. హోటల్, హాస్టల్‌కు అద్దెక్కిచ్చి నెలకు రూ.10లక్షలు వసూలు చేస్తున్నాడు. ఈ విషయంపై హైడ్రాకు ఇంటి యజమాని ఫిర్యాదు చేయడంతో స్పందించిన హైడ్రా.

## మామిళ్ళపల్లి కృష్ణయ్యకి ఘన నివాళులు అర్పించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 23 (అక్షరంన్యూస్)
సత్తుపల్లి: కిష్టారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్, కిష్టారం పి.ఏ.సిఎస్ అధ్యక్షులు మామిళ్ళపల్లి కృష్ణయ్య మృతి చెందగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను టిజీ ఐడిసీ చైర్మన్



మువ్వా విజయబాబు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## రాఘవేంద్రుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు

**నా గురూజీ అంటూ విషెస్ తెలిపిన అల్లు అర్జున్**




టాలీవుడ్ దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు పుట్టినరోజు సందర్భంగా సినీ ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా తన గురువుకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా వేదికగా అల్లు అర్జున్ ఒక పోస్ట్ చేస్తూ, 'నా గురుజీ రాఘవేంద్రరావు గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు! నా మొదటి దర్శకుడు. నన్ను సినిమాల్లోకి పరిచయం చేసిన వ్యక్తి. ఈ జీవితాంతం రుణపడి ఉంటానని అల్లు అర్జున్ పేర్కొన్నారు. ఈ పోస్ట్‌తో పాటు రాఘవేంద్రరావుతో కలిసి ఉన్న ఫోటోను కూడా అల్లు అర్జున్ పంచు కున్నారు. కాగా ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది. అల్లు అర్జున్‌ను 2003లో విడుదలైన 'గంగోత్రి' సినిమాతో రాఘ వేంద్రరావు తెలుగు తెరకు పరిచయం చేశారు. ఈ చిత్రం మంచి విజయం సాధించి, అల్లు అర్జున్ సినీ కెరీర్‌కు బలమైన పునాది వేసింది. తన తొలి చిత్రాన్ని తెరకెక్కించి, తనను హీరోగా నిలబెట్టినం దుకు రాఘవేంద్రరావుపై అల్లు అర్జున్ ఎప్పుడూ గౌరవాన్ని, కృతజ్ఞతను వ్యక్తం చేస్తుంటారు. ఈ పుట్టినరోజు శుభాకాంక్షలు మరోసారి వారి మధ్య ఉన్న గురు–శిష్య బంధాన్ని స్పష్టం చేశాయి.

## డైరెక్టర్ బాబీకి చిరు కానుక







మెగాస్టార్ చిరంజీవి, డైరెక్టర్ బాబీకి ఉన్న అను బంధం అందరికీ తెలిసిం దే. చిరంజీవికి స్వయంగా ఫ్యాన్ అయిన బాబీ.. ఫ్యాన్ బాయ్ సినిమా అంటూ గతంలో చిరుతో వాల్తేరు వీరయ్య మూవీ తీసి మంచి హిట్ ఇచ్చాడు. అప్పటి నుంచి ఇద్దరి నడుమ మంచి సాన్నహిత్యం కొనసాగు తోంది. త్వరలోనే చిరుతో మరో మూవీ తీసేందుకు కూడా రెడీ అవుతున్నాడు. ఈ క్రమంలోనే చిరంజీవి డైరెక్టర్ బాబీకి ఖరీదైన గిఫ్ట్ ఇచ్చాడు. తాజాగా ఆ ఫొటోలను పంచుకున్నాడు బాబీ. చిరంజీవి ఖరీదైన వాచ్ ను బాబీకి గిఫ్ట్ ఇచ్చాడు. దీనిపై బాబీ స్పెషల్ ట్వీట్ చేశాడు. 'చిరంజీవి గారి నుంచి నాకు మెగా సర్ ప్రైజ్ వచ్చింది. ఈ బహుబతికి అస్సలు వెలకట్టలేను. థాంక్యూ అన్నయ్య. ఈ గిఫ్ట్ ను ఎప్పటికీ గుర్తుంచుకుంటా' అంటూ రాసుకొచ్చాడు బాబీ. ఈ ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. చిరంజీవి గతంలో చాలా మందికి ఇలాంటి గిఫ్ట్ లు ఇచ్చారు. ఇంటికి పిలిచి భోజనాలు పెట్టి వారిని ఎంకరేజ్ చేస్తుంటారు. ఇప్పుడు బాబీకి కూడా అలాంటి గిఫ్ట్ తో ఎంకరేజ్ చేశారని ఆయన ఫ్యాన్స్ అంటున్నారు.



# కేన్స్ ఫెస్టివల్‌లో ఐశ్వర్య ప్రత్యేకం









**డ్రెస్‌పై భగవద్గీత శ్లోకంతో ఆకట్టుకున్న అందాలరాశి**

కేన్స్ ఫిలం ఫెస్టివల్‌లో అందాల రాశి ఐశ్వర్యారాయ్ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. 22వ సారి కేన్స్ వేడుకలకు హాజరయ్యారు ఐశ్వర్యారాయ్... మొదటిరోజు హాఫ్ వైట్ శారీలో భారతీయత ఉట్టిపడేలా రాయల్ లుక్‌లో కనిపించింది. రెండో రోజూ తన ప్రత్యేకతను చాటుకున్నారు. మోడ్రన్ దుస్తులు ధరించినప్పటికీ భారతీయ సంస్కృతి సంప్రదాయలకు విలువనిచ్చారు. తన డ్రెస్‌పై భగవద్గీత శ్లోకంతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ప్రముఖ డిజైనర్ గౌరవ్ గుప్తా ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఫొటోలు షేర్ చేశారు. 'ఐశ్వర్య ధరించిన డ్రెస్‌కు ఒక ప్రత్యేకత ఉంది. ఆ బనారసీ కేప్‌పై 'భగవద్గీతలోని 'కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన' అనే శ్లోకాన్ని చేతితో సంస్కృతంలో ఎంబ్రాయిడరీ చేశారు' అని తెలిపారు. దీంతో ఈరోజు ఐశ్వర్య ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను, భగవంతుడు అందించిన అమూల్య సంపద భగవద్గీత గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు. ఐశ్వర్య రెండోరోజు లుక్‌పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అలాగే భగవద్గీతకు ఇటీవల యునెస్కో (జఔఇ÷ూఅక్ష) మెమొరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని ఐశ్వర్య ప్రపంచానికి చాటిచెప్పడం కోసం ఈ డ్రెస్ ధరించి ఉంటారని అభిప్రాయపడుతున్నారు. తొలిరోజు కూడా ఈ కేన్స్ క్వీన్ తన లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. కొన్నేళ్లుగా కేన్స్‌లో మెరుస్తున్న ఈ భామ ఈసారి భారతీయత ఉట్టిపడేలా.. చీరకట్టుతో నుదుటిన సిందూరం పెట్టుకొని సినీప్రియుల దృష్టిని ఆకట్టుకున్నారు.

# రాజమౌళితో మహేశ్ మూవీ

**తదుపరి ఎవరంటూ అప్పడే ఊహాగానాలు**


'సూపర్ స్టార్' మహేష్ బాబు ప్రస్తుతం ఎస్ఎస్ రాజామౌళి దర్శకత్వంలో ఎస్ఎస్ఎంబీ 29 చేస్తున్న సంగతి తెలిసిందే. హాలీవుడ్ రేంజ్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ ఇటీవలే మొదలైంది. కొన్ని కీలక షెడ్యూల్స్ పూర్తి చేశాడు జక్కన్న. కానీ ఈ సినిమా ఎప్పుడు కంప్లీట్ అవుతుంది, అసలు షూటింగ్ ఎంతవరకు వచ్చిందనే విషయంలో అఫీషియల్ కన్ఫర్మేషన్ లేదు. కానీ మహేష్ నెక్స్ట్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 30 ఎవరితో చేయబోతున్నాడనే చర్చ మాత్రం జరుగుతోంది. ఎస్ఎస్ఎంబీ 29 రిలీజ్ అయ్యాక మహేష్ బాబుకి హాలీవుడ్ రేంజ్ స్టార్ డమ్ రావడం పక్కా. కాబట్టి నెక్స్ట్ ప్రాజెక్ట్‌ను అంత ఈజీగా తీసుకునే ఛాన్స్ ఉండదు. ఖచ్చితంగా ఎస్ఎస్ఎంబీ 30 అంతకుమించి అనేలా ప్లాన్ చేయడం గ్యారెంటీ. మరి ఆఫర్ట్ ఎస్ఎస్ఎంబీ 29ని, మహేష్ బాబుని హ్యాండిల్ చేసే దర్శకుడు ఎవరంటే.. ఇద్దరు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. లేటెస్ట్ ట్రెండ్ ప్రకారం.. ఇద్దరిలో ఎవరో ఒకరు ఫైనల్ అయ్యేలా కనిపిస్తున్నారు. పుష్ప సినిమాతో పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను షేక్ చేసి, రాజమౌళి రికార్డ్ బ్రేక్ చేసిన సుకుమార్ మరోసారి మహేష్‌తో వర్క్ చేసే ఛాన్స్ ఉందని అంటున్నారు. వన్ నేనొక్కడినే సినిమాతో మహేష్ బాబుకి హిట్ ఇవ్వలేకపోయిన సుకుమార్.. ఈసారి ఆ ఛాన్స్‌ను వదులుకునేలా లేడు. కాబట్టి.. రాజమౌళి సినిమా తర్వాత సుకుమార్ సినిమా ఉండే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇక సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ, మహేష్ బాబుతో సినిమా చేయడానికి ఎప్పటి నుంచో ప్రయత్నాల్లో ఉన్నాడు. ఆ మధ్య ఓ స్టోరీ లైన్ కూడా వినిపించినట్టుగా టాక్ వచ్చింది. ప్రస్తుతం ప్రభాస్‌తో స్పిరిట్ చేస్తున్న సందీప్.. ఆ తర్వాత రణబీర్ కపూర్‌తో యానిమల్ పార్క్ చేయనున్నాడు. కాబట్టి ఎస్ఎస్ఎంబీ 30 సందీప్ చేసే ఛాన్స్ లేకపోలేదు. మొత్తంగా.. సుకుమార్, సందీప్ రెడ్డిలలో ఎవరో ఒకరు మహేష్ నెక్స్ట్ ప్రాజెక్ట్ టేకప్ చేసేలా ఉన్నారనే చెప్పాలి. ఈ ఇద్దరు డైరెక్టర్లు చేసిన చివరి సినిమాలు పాన్ ఇండియా లెవల్లో హిట్ కొట్టాయి. కాబట్టి ఎవరు చేసినా పర్లేదు అని మహేష్ ఫాన్స్ అంటున్నారు.



# తప్పుడు వార్తలను ఎలా ప్రచారం చేస్తున్నారు

**వైరల్ ఫొటోపై ప్రీతి జింటా ఆగ్రహం**

వైభవ్ సూర్య వంశీ.. ప్రస్తుతం భారత క్రికెట్‌లో ఈ 14 ఏళ్ల యంగ్ క్రికెటర్ పేరు బాగా వినిపిస్తోంది. ఈ ప్లేయర్ దూకుడు చూస్తుంటే త్వరలోనే భారత జట్టులోకి రావచ్చునని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అయితే ఇంతలోనే వైభవ్ గురించి ఒక తప్పుడు వార్త సోషల్ మీడియాలో వైరలవుతోంది. ఇదే విషయంలో బాలీవుడ్ నటి, పంజాబ్ కింగ్స్ కో ఓనర్ ప్రీతి జింటా పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ తర్వాత, వైభవ్ సూర్యవంశీ ఫోటో ఒకటి సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. ఈ ఫొటోల్లో వైభవ్ ను ప్రీతి జింటా హగ్ చేసుకున్నట్లు చూపించారు. దీంతో కొందరు నెటిజన్లు ప్రీతి జింటాపై విమర్శల వర్షం కురిపించారు. సోషల్ మీడియా వేదికగా ట్రోల్స్ చేశారు. అంతేకాకుండా 14 ఏళ్ల ఆటగాడికి అలా హాగ్ ఇవ్వడం ఏంటని కొన్ని వెబ్ సైట్లు కూడా నెగెటివ్ కథనాలు ప్రచరించాయి. తాజాగా ఇదే విషయంపై ప్రీతి జింటా స్పందించారు. ఈ ఫోటోలు పూర్తిగా ఫేక్ అని, వార్తా ఛానెళ్లు కూడా ఇలాంటి తప్పుడు చిత్రాలను ప్రసారం చేయడమేంటని ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది.'ఇది మార్ఫింగ్ చేసిన ఫోటో. తప్పుడు వార్తలను ఎలా ప్రచారం చేస్తున్నారు. ఆఖరి న్యూస్ ఛానెల్స్ కూడా మార్ఫింగ్ చేసిన చిత్రాలను ఉపయోగించి వాటిని వార్తలుగా చూపిస్తున్నాయి. వీటిని చూసి నేను ఆశ్చర్యపోయాను' అని ఎక్స్ (ట్విట్టర్) లో రాసుకొచ్చింది ప్రీతి జింటా. దీంతో ఈ వైరల్ ఫొటోపై ప్రీతి జింటా స్వయంగా స్పందించింది.నిజం చెప్పాలంటే మే 17న రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్ తర్వాత పంజాబ్ కింగ్స్ యజమాని ప్రీతి జింటా వైభవ్ సూర్యవంశీని కలిసింది. అక్కడ వారిద్దరూ జస్ట్ కరచాలనం చేసుకుని మాట్లాడుకున్నారంతే. అంతే కానీ ప్రీతి జింటా వైభవ్‌ను హగ్ చేసుకోలేదు. కానీ కొందరు నెటిజన్లు వారిపై మార్ఫింగ ఫొటోలు క్రియేట్ చేసి నెట్టింట వైరల్ చేశారు.



# మిచెల్ మార్ష్ మెరుపు సెంచరీ




వరుస విజయాలతో ఐపీఎల్ సీజన్ 2025 తొలిస్థానంలో నిలిచి జోరు మీద ఉన్న గుజరాత్ టైటాన్స్‌కు లక్నో సూపర్ జియాంట్స్ ఝలక్ ఇచ్చింది. ప్లేఆఫ్స్‌కు తొలిసారి చేరుకున్న గుజరాత్ లీగ్ మ్యాచ్‌లో హ్యాట్రిక్ విజయాల అనంతరం ఒక ఓటమిని చవిచూసింది. ప్లేఆఫ్స్‌కు చేరకపోయినా పరువు నిలబెట్టుకోవాలనే కసితో ఆడిన లక్నో మంచి విజయాన్ని అందుకుంది. 33 పరుగుల తేడాతో ఎల్ఎస్‌జీ మ్యాచ్‌ను సొంతం చేసుకుంది.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లక్నో సూపర్ జియాంట్స్ 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 235 పరుగులు సాధించింది. మిచెల్ మార్ష్ బ్యాట్‌తో దుమ్మురేపడంతో భారీ స్కోర్ సాధ్యమైంది. చివరి రెండో లీగ్ మ్యాచ్‌లో మిచెల్ 64 బంతుల్లో 117 పరుగులతో అదరగొట్టాడు. 10 ఫోర్లతో చెలరేగగా.. 8 సిక్సర్లతో గుజరాత్ బౌలర్లపై విజృంభించాడు. ఓపెనర్ మర్‌క్రమ్ 36 పరుగులు చేయగా.. కెప్టెన్ రిషబత్ పంత్ 16 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. మిచెల్‌కు సహకరిస్తూ నికోలస్ పూరన్ 27 బంతుల్లో 56 పరుగులు చేసి అర్ధ శతకాన్ని నమోదు చేశాడు. 4 ఫోర్లు, 5 సిక్సర్లు బాది నాటౌట్‌గా నిలిచాడు. మిచెల్ మార్ష్ బ్యాటింగ్ ముందు గుజరాత్ బౌలర్లు తేలిపోయారు. స్టార్ బౌలర్లు ఉన్నా కూడా లక్నోను పరుగులు తీయకుండా నియంత్రించలేకపోయారు. అర్షద్ ఖాన్, సాయి కిశోర్ మాత్రమే అతికష్టంగా రెండు వికెట్లు తీశారు. లక్నో విధించిన భారీ స్కోర్‌ను గుజరాత్ టైటాన్స్ సాధించలేకపోయింది. 9 వికెట్లు కోల్పోయి 202 పరుగులు చేసింది. షారూక్ ఖాన్ అర్ధశతకం మినహా మిగతా బ్యాటర్లు భారీ స్కోర్ సాధించలేకపోయారు. సాయి సుదర్శన్ (21) తక్కువ స్కోర్ చేయగా.. కెప్టెన్ శుభమన్ గిల్ నుంచి కూడా భారీ స్కోర్ రాలేదు. 35 పరుగులకు ఔటవగా.. జోస్ బట్లర్ 33 పరుగులు చేశాడు. షెర్ఫానే రూథర్‌ఫోర్డ్ 22 బంతుల్లో 38 పరుగులతో మెరిశాడు. అర్షద్ ఖాన్ (1), కగిసో రబాడా (2), రషీద్ ఖాన్ (4లి), సాయి కిశోర్ (1) సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ప్లేఆఫ్స్ చేరకున్నా పరువు నిలుపుకోవాలనే ఉద్దేశంతో బ్యాటర్లు విధించిన స్కోర్‌ను లక్నో బౌలర్లు విజయవంతంగా కాపాడారు. స్కోర్‌ను నియంత్రిస్తూనే వికెట్లు పడగొట్టారు. విల్ రూర్కీ 3 వికెట్లతో టైటాన్స్‌ను చావుదెబ్బ కొట్టగా.. ఆవేశ్ ఖాన్, ఆయుశ్ బదౌనీ తలా రెండు వికెట్లు తీశారు. ఆకాశ్ సింగ్, షాబాద్ అహ్మద్ ఒక్కో వికెట్ పడగొట్టారు.ప్లేఆఫ్స్‌కు ఎప్పుడో చేరిపోయిన గుజరాత్ టైటాన్స్ లక్ష్య ఛేదనలో కొంత నిర్లక్ష్యం కనిపించింది. ఈ మ్యాచ్ గెలిచినా ఎలాంటి ప్రయోజనం ఉండదనే భావనతో ఎలాంటి పోరాటం చేయలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఏమాత్రం అప్రమత్తత లేకపోవడంతో ఓటమి చెందిన గుజరాత్ టైటాన్స్ ట్రోఫీ గెలవాలంటే ఆటపై పూర్తి దృష్టి సారించాల్సి ఉంది. ఫైనల్‌లో తలపడాల్సిన జట్టు ఇలా ఏమరుపాటుతో ఉంటే కప్ చేజారినట్టే.

# ఐపీఎల్‌లో అత్యధికంగా ప్లే ఆఫ్ చేరిన జట్లు




ఐపీఎల్ 2025 లీగ్ దశ దాదాపు ముగింపుకు వచ్చేసింది. ఇక మిగిలింది ప్లే ఆఫ్, ఫైనల్ మ్యాచ్‌లే. ఈ నేపథ్యంలో అత్యధికసార్లు టైటిల్ గెల్చిన జట్లుగా చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ నిలిస్తే కేకేఆర్ జట్టు మూడు సార్లు టోర్నీ గెల్చుకుంది. అయితే కొన్ని జట్లు టైటిల్ గెలవకపోయినా అత్యధిక సార్లు ప్లే ఆఫ్ చేరాయి. ఐపీఎల్ 2025 సీజన్ 18 మరి కాస్సేపట్లో ముగుస్తోంది. ఈ 18 సీజన్లలో చెన్నై సూపర్ కింగ్స్ 5 సార్లు టైటిల్ గెల్చుకుంది. ఇదే జట్టు 12 సార్లు అత్యధికంగా ప్లే ఆఫ్స్ చేరింది. ఈ జట్టు తాజాగా 2023లో టోర్నీ గెల్చుకుంది. ఇక చెన్నై సూపర్ కింగ్స్ తరువాత అత్యధికంగా ప్లే ఆఫ్ చేరిన జట్టు ముంబై ఇండియన్స్. 10 సార్లు ప్లే ఆప్ చేరగా 5 సార్లు టైటిల్ గెల్చుకుంది. ఈ జట్టు చివరిసారిగా 2020లో టైటిల్ సాధించింది. ఇక రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు పరిస్థితి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేకపోయిన ఆర్సీబీ 10 సార్లు ప్లే ఆఫ్ చేరింది. ఈ సీజన్‌లో 12 మ్యాచ్‌లలో 17 పాయింట్లు సాధించి 2వ స్థానంలో ఉంది. కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు ఇప్పటి వరకు 8 సార్లు ప్లే ఆఫ్‌కు చేరింది. మూడు సార్లు ట్రోఫీ గెల్చుకుంది. 2012, 2014 తరువాత గత ఏడాది 2024లో టైటిల్ గెల్చుకుంది. ఈసారి మాత్రం ప్లే ఆఫ్ చేరలేకపోయింది. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఇప్పటి వరకు 7 సార్లు ప్లే ఆఫ్ చేరగా రెండు సార్లు టైటిల్ గెల్చుకుంది. 2009లో దెక్కన్ ఛార్జర్స్ పేరుతో 2016లో ఎస్ఆర్‌హెచ్ పేరుతో గెల్చుకుంది. గత ఏడాది 2024లో ఫైనల్‌లో పరాజయం చెందింది. ఈసారి ప్లే ఆఫ్ చేరలేకపోయింది. ఇక ఢిల్లీ కేపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు 6 సార్లు ప్లే ఆఫ్ చేరాయి. రాజస్థాన్ రాయల్స్ 2008లో ఓసారి టైటిల్ గెల్చుకుంది. ఈసారి ప్లే ఆఫ్ చేరలేకపోయింది. ఇక ఢిల్లీ కేపిటల్స్ ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేదు. 2020లో ఫైనల్ వరకు చేరింది. పంజాబ్ కింగ్స్ లెవెన్ 3 సార్లు ప్లే ఆఫ్ చేరింది కానీ టైటిల్ గెలవలేకపోయింది. ఈసారి 17 పాయింట్లతో ఇప్పటికే ప్లే ఆఫ్ స్థానం ఖాయం చేసుకుంది. ఇక గుజరాత్ టైటాన్స్ జట్టు తొలి సీజన్ 2022లోనే ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడు మూడోసారి ప్లే ఆఫ్ చేరింది. లక్నో సూపర్ జెయింట్స్ రెండు సార్లు ప్లే ఆఫ్ చేరింది. ఈసారి ప్లే ఆఫ్‌కు ముందే నిష్క్రమించింది.

## పంజాబ్ కింగ్స్‌లో గందరగోళం

### ఛండీగఢ్ కోర్టులో పిటిషన్ దాఖలు



ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో పంజాబ్ కింగ్స్ టీమ్‌కు శ్రేయస్ అయ్యర్ నాయకత్వం వహిస్తున్నాడు. అతడి కెప్టెన్సీలో పంజాబ్ వరుస విజయాలతో దూసుకుపోతోంది. 11 ఏళ్ల తర్వాత పంజాబ్ ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించింది. ఈసారి టాప్-2లోనూ నిలిచే ఛాన్స్ ఉంది. ఇంతలో ఆ జట్టులో గందరగోళం ఏర్పడింది. పంజాబ్ కింగ్స్ సహ యజమాని ప్రీతి, ఆ జట్టు డైరెక్టర్లు మోహిత్ బుర్మాన్, నెస్ వాడియాపై ఛండీగఢ్ కోర్టులో పిటిషన్ వేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఈ ఇద్దరూ సమావేశం నిర్వహించారంటూ పిటిషన్?లో పేర్కొన్నారు. మోహిత్ బుర్మాన్, నెస్ వాడియా ఈ ఇద్దరూ నిబంధనలకు విరుద్ధంగా గత నెల సమావేశం నిర్వహించి, మునీశ్ ఖన్నాను కొత్త డైరెక్టర్‌గా ఎన్నుకున్నారని, ఆ నియామ కాన్ని నిలిపివేయాలని ప్రీతి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అలాగే ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కూడా అమలు చేయకుండా చూడాలని పేర్కొన్నారు.

కంపెనీ చట్టం 2013 ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా ఈ సమావేశం నిర్వహించారని ప్రీతి తన పిటిషన్‌లో పేర్కొన్నారు.అయితే మోహిత్ బుర్మాన్, నెస్ వాడియా, ప్రీతి ఈ ముగ్గురు %ఖూ౧% డ్రీమ్ క్రికెట్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లుగా ఉన్నారు. పంజాబ్ కింగ్స్ జట్టు ఈ కంపెనీకి చెందినదే. గతనెల 21న నిర్వహించిన సమావేశంలో ప్రీతితోపాటు మరో డైరెక్టర్ కరణ్ పాల్? కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలోనే కొత్త డైరెక్టర్‌గా మునీశ్ ఖన్నాను నియమించడాన్ని ప్రీతి వ్యవతిరేకించారు. ఈ క్రమంలోనే ఓనర్ల మధ్య వివాదం ముదిరింది. తాను ఈ మీటింగ్?కు హాజరైనప్పటికీ ఇది చట్ట విరుద్ధంగా ఏర్పాటు చేశారని, ఈ నియామకాన్ని నిలిపివేయాలని ప్రీతి కోర్టును కోరారు. కాగా, బోర్డులో వివాదాలు చెలరేగినప్ప టికీ పంజాబ్ కింగ్స్‌మ్యాచ్‌లకు డైరెక్టర్ ప్రీతి జింటా హాజరయ్యారు. జట్టుకు మద్దతుగా నిలుస్తూ ప్లేయర్లను ప్రోత్సహిస్తున్నారు.ఇక ఈ సీజన్?లో ఇప్పటికే ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించిన పంజాబ్, మరో రెండు మ్యాచ్?లు ఆడాల్సి ఉంది. మే 24న జైపూర్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో, మే 26న ముంబయి ఇండియన్స్‌తో ఆడనుంది.

## మళయాళీ ఫోటో గ్రాఫర్ రాధాకృష్ణన్ మృతి



ప్రముఖ ఫోటోగ్రాఫర్, మలయాళీ చిత్రం 'చార్లీ'లో నటుడిగా మెప్పించిన రాధాకృష్ణన్ చాక్యాత్ (53) గురువారం రాత్రి కన్నుమూశారు. ఆయన ఆకస్మిక మరణం మలయాళ సినీ పరిశ్రమలో తీవ్ర విషాదాన్ని నింపింది. ముంబైలో నివసిస్తున్న రాధాకృష్ణన్ చాక్యాత్, గత రాత్రి గుండెపోటుతో తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు, సన్నిహితులు తెలిపారు. ఆయన ఆకస్మిక మరణం ఫోటోగ్రఫీ, సినీ రంగాల్లో తీరని లోటును సృష్టించిందని సినీ ప్రముఖులు, అభిమానులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా టాప్ టెన్ ఫోటోగ్రాఫర్‌లలో ఒకరిగా పేరుగాంచిన ఆయన, అనేక ప్రముఖ బ్రాండ్‌లకు ఫోటో షూట్‌లు నిర్వహించారు. అలాగే దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా తెరకెక్కిన 'చార్లీ' చిత్రంలో 'డేవిడ్' పాత్రతో రాధాకృష్ణన్ చాక్యాత్ నటుడిగానూ ప్రేక్షకుల మన్ననలు పొందారు. ఫోటోగ్రఫీ, కెమెరా టెక్నిక్స్‌పై అనేక వర్క్‌షాప్‌లు, తరగతులు నిర్వహించి యువ ఫోటోగ్రాఫర్‌లకు స్ఫూర్తిగా నిలిచారు. అంతేకాకుండా, 'పిక్సెల్ విలేజ్' అనే యూట్యూబ్ ఛానెల్ ద్వారా ఫోటోగ్రఫీకి సంబంధించిన విలువైన సమాచారాన్ని పంచుకుంటూ లక్షలాది మంది సబ్‌స్క్రైబర్‌లను సంపాదించు కున్నారు. రాధాకృష్ణన్ చాక్యాత్ మరణ వార్తను ఆయన టీమ్ 'పిక్సెల్ విలేజ్'స సంతాపం ప్రకటించింది. 'మా ప్రియమైన గురువు, స్నేహితుడు, ప్రేరణ అయిన రాధాకృష్ణన్ చాక్యాత్ మరణ వార్తను బాధాతప్త హృదయంతో తెలియజేస్తున్నాము. మా ఫోటోగ్రఫీ ప్రయాణంలో ఆయన ఒక మార్గదర్శి. ప్రపంచాన్ని లెన్స్ ద్వారా ఎలా చూడాలి, దాని ఆత్మను ఎలా బంధించాలో ఆయన మాకు నేర్పించారు. ఆయన కుటుంబానికి, స్నేహితులకు, ఆయన ఉనికితో ప్రభావితమైన ప్రతి ఒక్కరికీ మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము' అని 'పిక్సెల్ విలేజ్' ఒక ప్రకటనలో పేర్కొంది.

## తొలి క్వాలిఫయర్‌కు నాలుగు జట్లు వ్యూహాప్రతివ్యూహాలు



లీగ్ దశ ముగింపు దశకు చేరుకుంటుండటంతో, ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో టాప్-టూ ఫినిషింగ్ కోసం టీంలు పోటీ పడుతున్నాయి. టాప్‌లో టూలో చోటు దక్కించుకున్న జట్లకు రెండు అవకాశాలు లభిస్తాయి. అందుకే టాప్‌లో చోటు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఇప్పుడు క్వాలిఫయర్ కోసం నాలుగు జట్లు ఎంపికయ్యాయి. ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ జట్లు అర్హత సాధించాయి. మరి ఈ జట్లలో టాప్ టూలో ఎవరు ఉంటారనే ప్రశ్న ఆసక్తిగా మారింది.

## విన్నర్‌కు దాదాపు ఇరవై కోట్ల వరకు ప్రైజ్‌మనీ




ఐపీఎల్2025 కీలక దశ కు చేరుకుంది. ప్లైఆఫ్ మ్యాచ్‌లు ప్రారంభంకానున్నాయి. ఇప్పటికే నాలుగు టీంలు ప్లైఆఫ్‌కు చేరుకున్నాయి. గుజరాత్ టైటాన్, రాయల్ ఛాలెంజర్స్, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ తమ బెర్త్‌లు ఖరారు చేసుకున్నాయి. ఈ ఐపీఎల్ ఫైనల్ పోటీ జూన్ 3న జరగనుంది. అహ్మదాబాద్ వేదికగా జరిగే ఆఖరి పోరులో గెలిచే టీం భారీగానే ప్రైజ్‌మనీ తీసుకెళ్లబోతోంది. గతంలో ఇచ్చిన ప్రైజ్‌మనీ ఆధారంగా లెక్కలు వేసుకుంటే మాత్రం 20 కోట్లకుపైగానే విజేతకు దక్కే అవకాశం ఉంది. అదే టైంలో రన్నర్‌కు దాదాపు పదమూడు కోట్ల రూపాయలు రానున్నాయి. ఇది 2022 నుంచి ఇస్తున్నది. ఇప్పటి వరకు దీన్ని మారుస్తున్నట్టు ఐపీఎల్ నిర్వాహకులు ఎక్కడా ప్రకటించలేదు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609